విలేఖరులు కావలెను

రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.

(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)

పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు

ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 235 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | గురువారం 26 సెప్టెంబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 235 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 26 THURSDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# మిస్టర్ ఫర్‌ఫెక్ట్ మినిస్టర్‌గా 'పవన్‌కళ్యాణ్'



వరల్డ్ రికార్డ్స్ యూనియన్ సర్టిఫికేట్ అందుకుంటున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

- కూటమి 100 రోజుల పాలనలో డిప్యూటీ సీఎం మార్క్
- స్వర్ణ గ్రామ పంచాయతీ'ల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు
- గ్రామీణాభివృద్ధి మంత్రిగా 'పవన్' ఆలోచనతో వరల్డ్ రికార్డు సొంతం
- ప్రతీ ఇంటికీ స్వచ్ఛమైన నీటి పంపిణీ, ఊరూరా రోడ్ల అభివృద్ధి పనులు
- పవన్' సలహాతో రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్యగణనకు ప్రభుత్వం దృష్టి
- ఇది మంచి ప్రభుత్వం అనేందుకు కనిపిస్తోన్న సాక్ష్యాలెన్నో..
- బాబు, పవన్‌ల జంటగా 'సంక్షేమాంధ్ర' సాధ్యమంటోన్న విశ్లేషకులు



రాయల్ జర్నలిజంఅమరావతి(స్పెషల్ కస్పాండెంట్) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులైంది. రాజకీయ దిగ్గజం, అనుభవజ్ఞులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, సంచలనాత్మక రాజకీయ వేత్తగా అనతికాలంలోనే పేరొందిన కొణిదెల పవన్‌కళ్యాన్ ఉప ముఖ్యమంత్రిగా ఆంధ్ర రాష్ట్రంలో ప్రస్తుతం సుభిక్షమైన పాలన కొనసాగుతోంది. ఈ వంద రోజుల్లో పాలనాపరంగా వారిద్దరూ కలిసి వెయ్యి అడుగులు ముందుకేశారు. ముఖ్యంగా కేబినెట్ మంత్రుల్లో అందరి కంటే డిప్యూటీ సీఎం, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, అటవీశాఖ మంత్రిగా పవన్‌కళ్యాణ్ ప్రభుత్వ పాలనలో నిర్ణయాత్మక శక్తిగా దూసుకుపోతోన్నారు. తనకు కేటాయించిన శాఖలకు సంబంధించి మాటల్లో కంటే చేతల్లోనే పనితీరును కనబరుస్తూ.. క్షేత్రస్థాయిలో గ్రామ గ్రామాన ఎన్నో అభివృద్ధి మార్పులు చేయగలిగారు.

**స్వర్ణ గ్రామ పంచాయతీ ఆలోచనతో వరల్డ్ రికార్డ్:** గ్రామాలు స్వయం సమృద్ధి సాధించి 'స్వర్ణ పంచాయతీ'లుగా అభివృద్ధి చెందేలా చేయడమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఇందులో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యక్రమం పేరిట ఒకే రోజు గ్రామసభల నిర్వహణ అనేది డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ మదిలో పుట్టిన మంచి ఆలోచన. స్థానిక సంస్థలకు గతంలో రూ.990 కోట్ల నిధులను ఆర్థిక సంఘం ఇవ్వలేదు. వాటిని కూటమి ప్రభుత్వం వచ్చాక మంజూరు చేసింది. మరో రూ.1100 కోట్లు కేంద్రం నుండి మ్యాచింగ్ గ్రాంట్‌గా వచ్చాయి. మరో రూ.2 వేల కోట్లను కేంద్రం అందిస్తుంది. ఉపాధి హామీ పనిదినాలను ఆమోదించేందుకు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు పెట్టాలని ఉపముఖ్యమంత్రి పవర్షీ కళ్యాణ్ నిర్ణయించారు. ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 23వ తేదీన 13, 326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు పెట్టారు. ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణంలో సర్పంచుల అధ్యక్షతన జరిగిన గ్రామ సభల్లో లక్షలాది గ్రామీణులు, రైతులు, కూలీలు, అధికారులు, కలెక్టర్‌లు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వానపల్లి గ్రామంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మైసూరవారిపల్లెలో నిర్వహించిన గ్రామ సభలకు హాజరయ్యారు. ఈ సభల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లో సాగించే అభివృద్ధి పనుల మీద, వివిధ ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకుని గ్రామాలు ఎలా అభివృద్ధి బాటలో సాగాలన్న దానిపై విస్తృతంగా చర్చలు జరిపారు. గ్రామ సభల్లో ఒకేరోజున రూ. 4,500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులను ఆమోదిస్తూ తీర్మానాలు చేశారు. ఈ పనుల కారణంగా 9 కోట్ల మందికి ఉపాధి లభించేలా, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి ఫలాలు అందేలా గ్రామ సభల్లో నిర్ణయాలు జరిగాయి. గ్రామాల్లో సీసీ రోడ్ల అభివృద్ధి, డ్రైన్లు, పశువుల పాకలు, చెరువుల





పూడికతీత, హార్టీకల్చర్ పనులు, చెక్ డ్యామ్‌ల నిర్మాణాలు, మైనర్ ఇరిగేషన్‌ల ట్యాంకులు తదితర పనులు చేసుకునేందుకు గ్రామస్తులంతా ఆమోదం పలికారు.

**అతిపెద్ద గ్రామ పాలనగా రికార్డు ఇది:** డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆలోచన మేరకు రాష్ట్రం అంతా ఒకేరోజు జరిగిన ఈ గ్రామ సభల నిర్వహణ కార్యక్రమం భారతదేశంలోనే జరిగిన అతిపెద్ద గ్రామ పాలనా కార్యక్రమంగా ప్రపంచ రికార్డులకెక్కింది. ఇదే స్ఫూర్తిని, గ్రామాల భవిష్యత్తు కీర్తిని కొండంత ఆశయ దీప్తితో ముందుకు తీసుకెళ్లి గ్రామ స్వపరిపాలనలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలపాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పలు సందర్భాల్లో చెప్పారు.

**ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత నీరు:** నరేంద్రమోదీ మూడోసారి ప్రధానిగా ధృడమైన సంకల్పంతో వికసిత్ భారత్-2047తో ముందుకు వెళ్తున్న క్రమంలో.. వారి ఆశయాలకు తగ్గట్టు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆలోచనా విధానాన్ని పరిపాలనలో చూపిస్తోన్నారు. ముఖ్యంగా గ్రామీణ యువతను దృష్టిలో ఉంచుకుని వరల్డ్ క్లాస్ ఇర్ఫ్రాస్ట్రక్చర్, ఉద్యోగాలు, ఇతర మార్పుల కోసం అహరహం తపిస్తున్నారు. జల్ జీవన్ మిషన్ పథకానికి కేంద్రం 50 శాతం నిధులిస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం కేంద్రమిచ్చే డబ్బులు



సరిగా ఖర్చు చేయకుండా పథకాన్ని రాష్ట్రంలో నిర్వీర్యం చేసింది. దీనిపై మళ్లీ కేంద్రాన్ని ఒప్పించి జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయి ద్వారా సురక్షిత నీళ్లు అందించేందుకు పవన్ కళ్యాణ్ ప్రణాళిక చేశారు. ఆ దిశగా తన శాఖలకు సంబంధించిన సమీక్షల్లో అధికారులకు దిశానిర్దేశం చేస్తోన్నారు.

**'పవన్' సలహాతో గ్రామాల్లో నైపుణ్య గణన:** రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్య గణన (స్కిల్ సెన్సెస్)కు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. యువత ఉపాధికి సంబంధించిన ప్రక్రియలో నైపుణ్య గణన చేస్తే బావుంటుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన సూచనలతో దేశంలోనే మొదటిసారిగా న్కైపుణ్య గణన చేపట్టబోతున్నా మని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటి వరకు నైపుణ్యాల గణన అంటే కేవలం చదువులు పూర్తిచేసి ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న వారినే ప్రధాన లక్ష్యంగా పెట్టుకునేవారు. కానీ, ఇప్పుడు దీనికి భిన్నంగా రాష్ట్రంలోని 15 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న అందరి నైపుణ్యాలను లెక్కించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.5 కోట్ల మంది నైపుణ్యాలు, వారి నైపుణ్యాల మెరుగుదలకు ఆసక్తులను తెలుసుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది.

**రాష్ట్రానికి మంచి చేసిన 'వైసీపీ విముక్త రాష్ట్ర నినాదం':** వైసీపీ పాలనలో రాష్ట్రంలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. అప్పట్లో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబును అక్రమ ంగా అరెస్టు చేసి జ్కైల్లో పె ట్టారు. పరామర్శకు జన సేన అధినేత పవన్ కళ్యా ణ్ రాకుండా బుక్ చేసు కున్న విమానాన్ని రద్దు చేశారు. రోడ్డు మార్గాన వస్తుంటే నందిగామలో అడ్డుకోవడంతో, పవన్ రోడ్డుపై పడుకుని ధర్నాకు దిగాల్సిన పరిస్థితి వచ్చింది. సాధారణంగా షూటింగ్‌లో చేయాల్సినవి ఆయన నిజ జీవితంలో చేసి పోరాటయోధునిగా పవన్ నిలిచారు. అప్పుడే ఈ రాష్ట్రాన్ని వైసీపీ విముక్త రాష్ట్రంగా మార్చాలని నినాదం అందుకుని ప్రజల్లో ఆయన చైతన్యాన్ని రగిల్చారు. ఫలితంగా, నేడు ఆంధ్ర ప్రజలు మంచి రోజులను చూస్తోన్నారు.

**రాజమండ్రి జైలు వైపు వేసిన 'పవన్' ఒక్క అడుగే సంచలనం:** రాజకీయాల్లోకి పవన్ కళ్యాణ్ ఒక ఆశయంతో వచ్చారు. 2014లో టీడీపీ, బీజేపీ పొత్తు పెట్టుకున్న సమయంలో ఓట్లు చీల్చ కూడదని.. పోటీకి దూరంగావుండి అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. టీడీపీ అధినేత, ప్రధాన ప్రతిపక్ష నేత నారా చంద్ర బాబు నాయుడును అక్రమంగా జైల్లో పెట్టిన పృుడు అంతా భయానక రాజ్యం నడుస్తోంది. టీడీపీ అధినాయకత్వం సైతం భిక్కుమొహమేసి దిక్కులు చూస్తోన్న కాలంలో జనసేనాని పవన్‌కళ్యాణ్ ధైర్యంగా ఒకే ఒక్క అడుగేశారు. రాజమండ్రి సెంట్రల్ జ్కైల్లో చంద్రబాబును కలిసిన అనంతరం రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలని ఆనాడు వారిద్దరూ నిర్ణయించుకున్నారు. సీట్లు సర్దుబాటుతో పాటు ఇతర అంశాల్లోనూ ఎక్కడా సమస్య రాకుండా చూసుకున్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోవుంటే రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని ఆలోచించారు. పవన్ తెగువ నిర్ణయాలతో మొత్తానికి కూటమి సక్సెస్ అయ్యింది. మోదీ 3వసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకుంది.

**ఆలోచనల్లో భిన్నత్వం.. రాష్ట్రాభివృద్ధికి ఏకత్వం:** వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఎన్నో అవకతవకలకు పాల్పడింది. ఖర్చుపెట్టిన డబ్బుకు లెక్కలు చూపలేదు. కేంద్రమిచ్చిన నిధులను మళ్లించుకున్నారు. ఉద్యోగులకు జీతాలివ్వలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు వెన్నుదన్నుగా నిలిచిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నారు. ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ వారు మెచ్చుకునేలా ప్రజాప్రతినిధుల నడవడిక ఉండాలని పవన్‌కళ్యాణ్ పలు సభల్లో పదేపదే ప్రస్తావిస్తూ ఉంటారు. గత పాలకులు విచ్చలవిడిగా రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారు. లక్ష కోట్ల బిల్లులు పెండింగులో పెట్టారు. ఇలాంటి కష్టసమయంలో అధికారంలోకి వచ్చామని.. కష్టనష్టాలను అన్నింటినీ అధిగమించి కేంద్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నదే పవన్‌కళ్యాణ్ తాపత్రయం. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కలిగించాలన్నదే ఆయన ధ్యేయం. ఏదేమైనప్పటికీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల సూపర్ కాంబినేషన్ కేవలం వందరోజుల్లోనే సూపర్ హిట్ అయ్యిందని.. వారి జంటతోనే రాష్ట్రం సంక్షేమాంధ్రగా కళకళలాడుతోందని రాజకీయ, సామాజిక విశ్లేషకులు చెబుతున్నారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ యోచనలేదు



విశాఖపట్నం: స్టీల్‌ప్లాంట్ అంశంపై కొందరు కావాలనే రాజకీయం చేస్తున్నారని ఏపీ మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. విశాఖ పట్నంలో మీడియాతో ఆయన మాట్లాడారు. "విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరగనీయబోమని స్వయంగా సీఎం చంద్రబాబే చెప్పారు కదా. పాద యాత్ర సమయంలో నేను కూడా అదే చెప్పాను. గత ఐదేళ్లలో విశాఖ ఉక్కుకు ఏ కొంచెమైనా సాయం జరిగి ందా?

## రాములవారి ఆలయ రథానికి నిప్పు ఘటన.. వ్యక్తి అరెస్ట్

అనంతపురం: హనకనహాళ్‌లో రాములవారి ఆలయ రథానికి నిప్పు పెట్టిన ఘటనపై 24 గంటల్లో కేసును ఛేదించామని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీశ్ తెలిపారు. ఈశ్వర్‌రెడ్డి అనే వ్యక్తి రథానికి నిప్పు పెట్టినట్లు గుర్తించామన్నారు. అనంతపురంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను ఆయన వెల్లడించారు. "ఈనెల 23న ఆలయ రథానికి నిప్పు పెట్టారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు 24 గంటల్లో కేసును ఛేదించాం. ఎర్రిస్వామిరెడ్డి సోదరులు రూ.20లక్షలు వెచ్చించి 2022లో రథం చేయించారు. దీనికోసం గ్రామస్థుల నుంచి ఎలాంటి విరాళాలు సేకరించలేదు. ఈ విషయంలో అన్నదమ్ముల మధ్య వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో జరిగిన గొడవతో రథానికి ఎర్రిస్వామిరెడ్డి కుమారుడు ఈశ్వర్‌రెడ్డి నిప్పుపెట్టాడు. అర్ధరాత్రి పెట్రోల్ పోసి నిప్పుపెట్టినట్లు విచారణలో అంగీకరించాడు. అతడు ప్రస్తుతం వైకాపా కార్యకర్త.. అయితే దీనిలో రాజకీయ కోణం లేదు. రథానికి నిప్పు అంశంలో మరేవరైనా ఉన్నారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నాం. ఈశ్వర్‌రెడ్డిని అరెస్ట్ చేశాం" అని ఎస్పీ తెలిపారు. కణేకల్లు మండలం హనకనహాళ్‌లోని ఆలయ రథానికి సోమవారం



అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడం కలకలం రేపింది. షెడ్డులో మంటలు, పొగ వ్యాపించడంతో స్థానికులు అప్రమ త్తమై మంటలు ఆర్పివేశారు. అప్పటికే రథం కొంతమేర కాలిపోయింది. తిరుమల లడ్డూ ప్రసాదం వివాదం నేపథ్యంలో ఈ ఘటనను ముఖ్యమంత్రి చంద్రబా బు సీరియస్‌గా తీసుకున్నారు. సమగ్రంగా దర్యాప్తు చేయాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. ఘటనా స్థలాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీశ్ పరిశీలించారు. వివరాలు ఆరా తీశారు.

## బెంగళూరును వణికించిన హత్యోదంతంలో కొత్త కోణం..!

బెంగళూరు: కర్ణాటకలో సంచలనం సృష్టించిన మహాలక్ష్మి(29) హత్యోదంతంలో మరికొన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆమెతోపాటు ఉద్యోగం చేస్తోన్న ఒక వ్యక్తే ఈ దారుణ హత్యకు కారణమని గుర్తించినట్లు పోలీసులు ప్రాథమికంగా వెల్లడించారు. మరొకరితో ఆమె సాన్నిహిత్యాన్ని సహించలేకనే నిందితుడు ఈ ఘటనకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. అయితే ఆ ప్రధాన నిందితుడి గురించి పోలీసులు ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. మహాలక్ష్మి తన భర్త నుంచి విడిపోయి బెంగళూరులోని వయ్యాలి కావల్ ప్రాంతంలో ఒంటరిగా నివసిస్తోంది. అయితే ఆమె హత్యకు గురైన విషయం శనివారం వెలుగుచూసింది. దుండగుడు ఆమె మృతదేహాన్ని 30 ముక్కలుగా నరికి ఉండొచ్చని ప్రాథమికంగా భావించినా.. వైద్య పరీక్షలో 59 ముక్కలుగా నరికేసినట్లు తేలింది. ఆమె తలనే మూడు ముక్కలుగా పగలగొట్టాడని



వెల్లడికావడం దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రతి శరీర భాగాన్నీ నరికే సమయంలో ఆనందం పొందాడని వైద్యులు అనుమానిస్తున్నారు. 'సడోమా సూకిస్ట్‌క్' అనే నేర స్వభావంతో రగిలిపోయినట్లు వైద్య నిపుణులు గుర్తించారు. తీవ్ర కలకలం రేపిన ఈ కేసులో ఆరు ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసిన పోలీసులు.. దుండగుడి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఆమె భర్త చెప్పిన వివరాల ప్రకారం..

# ఎడిటోరియల్

## ఇది స్వర్ణయుగం

ప్రతి రంగంలో కొన్ని చరిత్రాత్మక క్షణాలు ఉంటాయి. చదరంగంలో మన దేశానికిప్పుడు అలాంటి క్షణాలే. బుడాపెస్ట్‌లో ముగిసిన 45వ చెస్ ఒలింపియాడ్ భారతీయ చదరంగంలోనే కాదు.యావత్ భారత క్రీడారంగ చరిత్రలోనే చిరస్మరణీయం. మన ఆటగాళ్ళు తొలిసారిగా అటు ఓపెన్, ఇటు మహిళల కేటగిరీల్లో బంగారు పతకాలు సాధించి, దేశానికి మరువలేని కానుక ఇచ్చారు. చైనా, సోవియట్ రష్యా తర్వాత చెస్ ఒలింపియాడ్‌లో ఒకే ఏడాది ఇలా రెండు విభాగాల్లోనూ స్వర్ణాలు గెలిచిన మూడో దేశం మనదే. అలాగే, గుకేశ్, అర్జున్, దివ్య, వంతికల 4 వ్యక్తిగత స్వర్ణాలతో టోర్నీలో భారత్ తిరుగులేని ఆధిక్యాన్ని చాటింది.విశ్వనాథన్ ఆనందన్ బాటలో నడిచిన ఆయన శిష్యబృందం దేశాన్ని సమున్నతంగా నిలిపింది. కేవలం పదేళ్ళ క్రితం ఆశ్చర్యకరంగా కాంస్యం గెలిచి ఒలింపియాడ్‌లో బోణీ కొట్టిన దేశం, గడచిన 2022లో రెండు విభాగాల్లోనూ కాంస్యాలకే పరిమితమైన దేశం ఇవాళ ఈ స్థాయికి ఎదగడం అసామాన్యం. ఒక్కమాటలో నిన్న మొన్నటి దాకా చెస్‌లో సాగిన యూరోపియన్ ప్రపంచ ఆధిపత్యానికి తెరపడింది. ఆటకు భవిష్యత్ చిరునామాగా భారత్ ఆవిర్భవించింది. చదరం గంలో అక్షరాలా మన స్వర్ణయుగం ఆరంభమైంది.ఒలింపిక్స్ పోటీల్లో స్థానం లేని చెస్‌కు సంబంధించినంత వరకు ఈ చెస్ ఒలింపియాడే... ఒలింపిక్స్. అలాంటి అత్యున్నత స్థాయి పోటీల్లో... 193 దేశాలకు చెందిన అంతర్జాతీయ జట్లు పాల్గొన్న ఓపెన్ విభాగంలో, 181 దేశాలు పోటీపడ్డ మహిళా విభాగంలో మన జట్లు స్వర్ణాలు సాధించడం ఆషామాషీ వ్యవహారం కాదు. ప్రతి దేశం నుంచి అయిదుగురు అగ్రశ్రేణి క్రీడాకారుల జట్లు ఆ యా విభాగాల్లో పోటీ పడతాయి.అలాంటి చోట ఓపెన్ విభాగంలో తొమ్మిదో రౌండ్‌లో ఉజ్బెకిస్తాన్‌తో జరిగిన ఆటను డ్రా చేయడం తప్ప, మొత్తం 11 రౌండ్లకు గాను 10 రౌండ్లు మన భారత జట్టు గెలిచింది. టైటిల్ విజేతగా నిలిచింది. అంతేకాక 21 పాయింట్ల రికార్డ్ స్కోర్ సాధించి, రెండోస్థానంలో నిలిచిన 17 పాయింట్ల అమెరికా కన్నా చాలా పైన మనం నిలవడం విశేషం. మహిళా విభాగంలోనూ మొత్తం 11 రౌండ్లలో, ఒక్క 8వ రౌండ్‌లో పోలండ్‌తోనే మన జట్టు ఓడింది. అమెరికాతో ఆటను డ్రా చేసి, మొత్తం 19 పాయింట్లు సాధించి, స్వర్ణం సాధించింది. కనివిని ఎరుగని ఈ జంట విజయాల కారణంగానే ఇవాళ మన క్రీడా ప్రపంచం సంబరాలు చేసుకుంటోంది.మొత్తం మీద భారతీయుల ఆటగా పేరొందిన చదరంగంలో ఇప్పుడు మళ్ళీ పుట్టినింటికి పూర్వ వైభవం వచ్చింది. ఈ ఒలింపియాడ్ విజయాలు దేశవ్యాప్తంగా మన యువతరంలో దాగిన చదరంగ ప్రతిభాపాటవాలకు అద్దం పడుతున్నాయి. గుకేశ్ దొమ్మరాజు లాంటి మన ఆటగాళ్ళు కొందరు వ్యక్తిగత స్వర్ణాలు సైతం సాధించడం అందుకు నిదర్శనం. ఒకప్పుడు విశ్వనాథన్ ఆనంద్ లాంటి కొందరి పేర్లే వినిపించిన దేశంలో ఇటీవల దాదాపు 85 మంది గ్రాండ్ మాస్టర్లు ఉద్భవించారు. వారిలో పలువురు 20వ పడిలో వారే.అయిదుసార్లు ప్రపంచ చెస్ ఛాంపియనైన మ్యాగ్నస్ కార్ల్‌సెన్‌ను పలుమార్లు ఓడించిన ప్రజ్ఞానంద లాంటి టీనేజ్ వండర్లు మనకున్నారు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో అగ్రశ్రేణిలో నిలిచిన అర్జున్ ఇరిగైసి, విదిత్ గుజరాతీ, హరికృష్ణ తదితరులు మన పురుషుల జట్టులో ఉన్నారు. అలాగే, అనుభవమున్న కోనేరు హంపి జట్టులో లేకున్నా, ఒకట్రెండు తడబాట్లు ఎదురైనా సరే పట్టువదలక పోరాడి, ఒలింపియాడ్ విజయం సాధించిన ఆడపిల్లల జట్టు ఈ రోజున మనకుంది. అంతకంతకూ పెరుగుతున్న మన బలానికీ, బలగానికీ అది గీటురాయి.పోగుబడ్డ ప్రతిభావంతులకు నిరంతర సాధన, నిరుపమానమైన టీమ్ స్పిరిట్ కూడా తోడై తాజా అందలాన్ని ఎక్కించాయి. అదే సమయంలో మన ప్రస్తుత విజయ పరంపరకు స్ఫూర్తి... ప్రజ్ఞానంద, గుకేశ్ లాంటి పలువురికి చేయూతనిచ్చిన దీప్తి... శిక్షణకు ఎంతో ఖర్చయ్యే ఈ ఆటలో వర్ధిష్ణువులెందరికో స్పాన్సర్‌షిప్‌లు దక్కేలా తోడ్పడ్డ తెర వెనుక దీప్తి... 15వ వరల్డ్ చెస్ ఛాంపియనైన విశ్వనాథన్ ఆనంద్ అని మర్చిపో లేం. ప్రతిభ గల పిల్లల్ని తీర్చిదిద్దడానికి వీలుగా ఒక వాతావర ణాన్నీ, వ్యవస్థనూ కల్పించిన ఆలిండియా చెస్ ఫెడరేషన్ కృషినీ చెప్పుకొని తీరాలి. పెరిగిన సోషల్ మీడియా, హద్దులు లేని డిజిటల్ వ్యాప్తి సైతం మన యువతరాన్ని చెస్ వైపు ఆకర్షించిందీ నిజమే. భారతీయ స్ట్రీమింగ్ వేదికల్లో బాగా పాపులరైన చెస్‌బేస్ ఇండియాకు దాదాపు 19 లక్షల మంది సబ్‌స్క్రైబర్లున్నారు. ఆ వేదిక వివిధ టోర్నీల నిర్వహణతో పాటు క్రౌడ్ ఫండింగ్ ద్వారా పలువురు ఆటగాళ్ళకు ఆర్థికంగా అండగా నిలవడం చెప్పుకోదగ్గ విషయం. ఇప్పుడీ ఒలింపియాడ్ డబుల్ ధమాకా స్వర్ణాలు చెస్ ప్రాచుర్యంతో పాటు పిల్లల్లో ఆసక్తి పెంచడం ఖాయం.భారత చదరంగానికి ఇది శుభతరుణం. త్వరలో జరిగే వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో ప్రస్తుత చైనీస్ ఛాంపియన్‌తో 18 ఏళ్ళ మన గుకేశ్ పోరు కోసం అంతా ఆసక్తిగా చూస్తున్నారు. ఇప్పటికే ఉన్నవారు కాక, కనీసం మరో అరడజను మంది ఒలింపియాడ్‌లో స్థానం కోసం పోటీపడుతున్న స్థాయికి చేరాం. అయితే, ఇది చాలదు. ఆడపిల్లల్లో మన చెస్ బలగం ఇంకా పెరగాల్సి ఉంది. ఇదే అదనుగా కేంద్రం, రాష్ట్రాలు మరింత ప్రోత్సాహం అందిం చాలి.పాఠశాలల స్థాయి నుంచే చెస్ పట్ల పిల్లల్లో ఆసక్తిని పెంచాలి. బడుల్లోనే కాక గ్రంథాలయాల్లో, స్థానిక పట్టణ కేంద్రాల్లోనూ చెస్‌కు వసతులు కల్పించాలి. అలాగే మన దేశంలోనూ అగ్రశ్రేణి టోర్నీలు జరిగేలా చూడాలి. చెన్నై ఇవాళ చదరంగ ప్రతిభకు కేంద్రంగా మారిందంటే తమిళనా డు ప్రభుత్వం ఇచ్చిన చేయూత కారణం. అందరికీ అది ఆదర్శప్రాయం. స్వర్ణయుగం సుదీర్ఘంగా కొనసాగాలంటే ఇలాంటి చర్యలే కీలకం.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



రామసముద్రం సెప్టెంబర్ 25 రాయల్ జర్నలిజం: కర్ణాటక నుండి అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు.రామసముద్ర మండలం ఆర్. నడింపల్లి పంచాయతీ, ఎగువనల్లప్ప గారి పల్లెకు చెందిన టి. వెంకటరమణ కర్ణాటక మద్యం 85 టెట్రా ప్యాకెట్లు అమ్మడానికి తీసుకుని వస్తుండగా అరెస్టు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం



నందలూరు రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 25: రాష్ట్రంలో దుష్ట పాలన పోయి, ప్రజా పాలన కొనసాగుతుందని రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ గౌరవ "శ్రీ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం" పేర్కొన్నారు.రాజంపేట నియోజకవర్గ, నందలూరు మండలం,నూకినేనివల్లి గ్రామపంచాయతీ, పరిధిలో నిర్వహించిన మంచి ప్రభుత్వం,ప్రజా దర్బార్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ గౌరవ "శ్రీ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 100 రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత "ఇది మంచి ప్రభుత్వం "అని నిరూపించుకుంటున్నారు. "అవ్వ తాతల పెన్షన్ 4000,వికలాంగుల పెన్షన్ 6000, "లక్షలాది మంది పేదల ఆకలి తీర్చి "అన్న క్యాంటీన్లు" యువత భవిష్యత్తుకు "మెగా డీఎస్సీ", ప్రజల ఆస్తుల భద్రతకు "ల్యాండ్ యాక్ట్ రద్దు," వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు కొనసాగుతున్నారు.కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని ప్రజల కోసమే పనిచేస్తున్నాయని తెలిపారు.నాడు పేదల రక్తంతో పరిపాలన చేసిన వైసిపి ప్రభుత్వాన్ని అంతమొందించి, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో పాలన సాగిస్తుందన్నారు.గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో మన రాష్ట్రం ఎంతో సంక్షోభానికి గురైందని తిరిగి మన రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి దిశగా గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పలు సంక్షేమ పథకాలు అమలులోకి తీసుకువచ్చారని, మునుముందు మిగతా పథకాలు అమల్లోకి రానున్నట్లు చెప్పారు. పార్టీ కార్యకర్తలకు ఎలాంటి సమస్య ఉన్న వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు దక్కేలా చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం గ్రామ ప్రజల దగ్గర నుంచి వినతి పత్రాలు తీసుకొని అతి తొందరలో వాటిని పరిష్కరిస్తానని ఆమె ఇచ్చాడు. అలాగే వెలుగు సిబ్బందికి కూడా హామీ ఇచ్చాడు.ఈ సందర్భంగా నూకినేనిపల్లి గ్రామస్తులు సుగవాసి బాల సుబ్రహ్మణ్యం ని శాలువాలు,పూలమాలతో ఘనంగా సత్కరించి, బాణసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారులి .ఈ కార్యక్రమం లో నందలూరు మండలం లో ఉన్నటువంటి టీడీపీ, జనసేన, బిజెపి పార్టీ ల నాయకులు, కార్యకర్తలు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల కడుపు కొట్టిన వైసిపి ప్రభుత్వం

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి బాలిశెట్టి హరి ప్రసాద్



సిద్ధవటం రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 25 : సిద్ధవటం మండలం బొగ్గుడి వారి పల్లి సచివాలయంలో కూటమి రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల పరిపాలనపై కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరి ప్రసాద్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెప్పిన వాగ్దానం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన వెంటనే వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ పెంచిన ఘనత మా ప్రభుత్వానికి దక్కుతుందని వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు నిరుపేదలకు అందించే 5 రూపాయల భోజనం మంజూరు చేయకుండా పేదల కడుపు కొట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని వైసిపి గవర్నమెంట్ లో ఇసుక రీచులకు సమయం అయిపోయినా కూడా దౌర్జన్యంగా ఇసుక రవాణా చేశారని ప్రతిపక్ష పార్టీలో మేము ఉన్నప్పుడు ఇసుక రవాణాను అడ్డుకుంటే మా మీద దౌర్జన్యంగా కేసులు పెట్టించారని కూటమి ప్రభుత్వములో ఇసుక రవాణాలో అతి తక్కువ ధరతో అందిస్తున్నామని మీరు అధికారంలో ఉన్నప్పుడు మట్టి మాఫియా ఇసుక మాఫియా లిక్కర్ మాఫియా చెలరేగిపోయాయని ఆయన ధ్వజమెత్తారు మా పార్టీ కార్యకర్తలపై వైసిపి గవర్నమెంట్ లో ఎన్నో తప్పుడు కేసులు పెట్టారని వ్యవస్థలు సర్వనాశనం చేశారని ఆయన అన్నారు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజర్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలు అందించిన ఘనత మా ప్రభుత్వానికి దక్కుతుందని మొదటి వంద రోజుల్లోనే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వసనీయత పెరిగిందని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఒక్కరూ చిరునవ్వుతో ఉన్నారని వాళ్లకు నెలసరి జీతం 1 తేదీన వారి అకౌంట్లో జమ అవుతున్నాయని గత ప్రభుత్వంలో జీతాల కోసం ఎదురు చూసే పరిస్థితి ఉండేదని ఆయన అన్నారు సంక్రాంతి పండుగకు తిరిగి చంద్రన్న కానుకలు ప్రతి ఒక్కరికి అందుతాయని గత వైసిపి ప్రభుత్వం లో ఏ పండుగకు కానుకలు ఇవ్వలేదని వైసీపీ ప్రభుత్వంలో లడ్డు పైన కూడా అవినీతి జరిగింది అంటే ఇంతకంటే ఘోరం ఇంకొకటి లేదని ఆయన అన్నారు పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య మాట్లాడుతూ సిద్ధవటం మండలంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జంగాలపల్లె గ్రామపంచాయతీ ఇసుక రవాణా అనుమతి అయిపోయినా కూడా దౌర్జన్యంగా ఇసుక రవాణా చేశారని అప్పటి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు నాయకత్వంలో ఇసుక వాహనాలు అడ్డుకుంటే వ్యవస్థలు సర్వనాశనం చేసి అధికారులు వైసిపి పార్టీకి వత్తాసు పలికి ప్రభుత్వ ఖజానా సర్వ నాశనం చేశారని అన్నారు ఇప్పటికీ అప్పటికి మా పార్టీ కార్యకర్తలు వైసిపి పార్టీ వాళ్ళు ఎన్ని ప్రలోభావాలు పెట్టిన పార్టీ ఐక్యత కోసం కృషి చేశారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్,మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు గ్రామపంచాయతీ సెక్రటరీ సుజాత వర్క్ ఇన్స్పెక్టర్ శివయ్య తెలుగుదేశం పార్టీ నేత వీరనాల రామచంద్ర చంద్ర ఓబుల్ రెడ్డి సర్పంచ్ చంద్రకళ చెంచయ్య నాయుడు రామ్మోహన్ నాయుడు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఇది మంచి ప్రభుత్వం విజయవంతం



సిద్ధవటం రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 25 : సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ సచివాలయం నందు బుధవారం ఇది మంచి ప్రభుత్వం జరిగినది ఈ కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి జయసింహ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నింటినీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనలో జరిగిన అభివృద్ధి నెరవేర్చిన హామీల గురించి ప్రజలకు వివరించారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేవలం ఐదు రూపాయలతోనే ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం అయినది అన్నారు ప్రజలకు నిద్ర లేకుండా చేసిన" ల్యాండ్ టైటిల్ యాక్ట్ "ను రద్దుచేసి ప్రజల ఆస్తులను భద్రత కల్పించారు నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులకు భర్తీ చేయడం సంతోషమన్నారు ఇటీవల విజయవాడ నగరంలో వరదల్లో ప్రజలు విలవిలలాడుతున్నప్పుడు పది రోజులు పాటు బస్సులో ఉండి నిద్రాహారాలు మాని ప్రజలను ఓ తండ్రిలా మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాపాడుకున్నారు మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ పెంచిన పింఛన్ల గురించి ప్రజలకు వివరించారు టిడిపి నేత పుత్త రామచంద్రయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు కావడంతో ఇది మంచి ప్రభుత్వము అనే కార్యక్రమం జరుపుకోవడం సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, హౌసింగ్ అధికారి చెన్నయ్య, శివయ్య, శ్రీకర్, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు

## ప్రత్యామ్నాయ పంట ఉలువలు పంపిణీ సద్వినియోగం చేసుకోండి :కన్వీనర్ గణేష్



అమరాపురం రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 25: మండల పరిధిలోని వలస గ్రామ సచివాలయంలో ఖరీఫ్ 2024 సీజన్ లో దుక్కి దున్నుకొని అలాగే బీడుగా వదిలిన భూములకు ప్రత్యామ్నాయ పంటగా ఉలువలు 8 శాతం రాయితీతో ప్రభుత్వం రైతులకు అందజేస్తున్నట్లు మండల కన్వీనర్ గణేష్ తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలో భాగంగా ఉలువలు కార్యక్రమం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ లక్ష్మి పవన్, పంచాయతీ కార్యదర్శి ఈరన్న, వెల్ఫేర్ అసిస్టెంట్ శివరాజ్, ఇంజనీరింగ్ పవన్ శిక్షావల్లి , మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, ఎక్స్ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, డీలర్ రాధాకృష్ణ ,బిఎస్ నాగరాజ్, బూత్ ఇంచార్జ్ కుమార్ మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ, సుబ్బారెడ్డి ,దేవరాజ్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార మాసోత్సవాల ప్రాముఖ్యతపై అవగాహన



రాయల్ జర్నలిజం (కాకుమాను) స్థానిక మండల కేంద్రం కాకుమాను ఎస్సీ అంగన్వాడి కేంద్రము నందు బుధవారం పోషకాహార మహోత్సవాల ప్రాముఖ్యతపై కాకుమాను ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ పి వెంకాయమ్మ గర్భిణీలు, తల్లులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. అదేవిధంగా గర్భిణీలు సకాలంలో వ్యాక్సిన్ తీసుకోవాలని వాక్సిన్ యొక్క ప్రాము ఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వాలంటీర్లు, ఏఎన్ఎంలు, గర్భిణీ స్త్రీలు, తల్లులు, ఆయాలు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే,ఎంపీ రాక: కన్వీనర్ గణేష్



అమరావురం రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 25: మండల పరిధిలోని నాగవనపల్లి మరియు మధ్యాహ్న కుంట గ్రామాలలో ఇది మంచి ప్రభుత్వం మరియు చెట్లు నాటే కార్యక్రమానికి మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు మండల కన్వీనర్ గణేష్ ఓ ప్రకటనల తెలిపారు. మండలంలోని ఉమ్మడి తెలుగుదేశం, బిజెపి ,జనసేన నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు.

## దీన దయాల్ ఉపాధ్యాయుని జన్మదిన వేడుకలు



రాయల్ జర్నలిజం లక్కిరెడ్డిపల్లె సెప్టెంబర్25 చక్రాయపేట మండలం సురభి నాగులగుట్టపల్లి గ్రామీణ గ్రంథాలయంలో భారతీయ జన సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు బిజెపి సిద్ధాంతకర్త పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ గారి 108వ జన్మదిన సందర్భంగా ఘనముగా ఉపాధ్యాయ గారి వేడుకలు నిర్వహించి పుష్పాంజలి ఘటించడం జరిగినది తొలిత దీన దయాల్ ఉపాధ్యాయ గారి చిత్రపటానికి పూలమాలు అలంకరించి నివాళు లర్పించడం ప్రపంచ మేధావులలో ఒకరుగా గుర్తింపబడ్డారు భారతదేశ ఆర్థిక వ్యవస్థ గురించి ఏకాత్మగా మానవ వాదాన్ని సర్వ ధర్మ సమ భావాన్ని రచించిన అపర మేధావి భారత మాజీ ప్రధాని వాజ్పేయి గారి ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ గారికి సిద్ధాంతని గురించి ప్రజా పోరాటం గురించి నేర్పించిన గురుతుల్లులు పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ వారు అఖిలభారత బిజెపి జనసంగ్ అధ్యక్షులుగా విశేష సేవలు అందించారు నీతికి నిజాయితీకి నిలువెత్తు ఆదర్శంగా జీవించారు వారికి ఘనంగా చక్రాయపేట మండల బిజెపి కమిటీ తరపున నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ కే రామచంద్రారెడ్డి బీజేవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ సోము దశరథ రాయలు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రామచంద్రారెడ్డి మండల బిజెపి కార్యదర్శి వల్లూరు సదాశివరెడ్డి ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శత జయంతి ఉత్సవాలు జరుపుకున్న కూటమి నాయకులు



లక్కిరెడ్డిపల్లి రాయల్ జర్నలిజం సెప్టెంబర్25: లక్కిరెడ్డిపల్లి మండలం జడ్పిటి హైస్కూల్ నందు బిజెపి కృష్ణయ్య అధ్యక్షతన హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు టిడిపి ప్రచార కార్యదర్శి విశ్వనాథ్ వీరు స్కూల్ పిల్లలకు అలాగే అక్కడి వచ్చిన నాయకులకు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గురించి ఆయన బాల్యం చదువులు విషయం అలాగేసమాజ సేవ ఏకత్వం మానవత్వమని ఇలాంటి మహనీయులు పుట్టిన దేశంలో మనం పుట్టడం గర్వకారణం అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు. డాక్టర్ షఫీ నాయక్, జై చంద్ర నాయుడు, హరి పుల్ల, స్కూల్ చైర్మన్ విజయ మోహన్, మద్దుల రామచంద్రయ్య,నాగరాజు, విజయ భాస్కర్, ముబారక్, బిజెపి గంగయ్య మసూద్, జెకె రెడ్డి, షేక్ అహ్మద్, పండిట్ దీన్ దయాల్ ఉత్తమ ఉపాధ్యాయుడని అలాగే సమాజ సేవకుడని ఇలాంటి మహనీయుడు విషయాలు తెలుసుకోవడం సమాజం కు ఎంతో అవసరమని శత జయంతి ఉత్సవాలు పాల్గొనడం ఆనందదాయకమని అన్నారు

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు

## మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు: భూ సమస్యలకు త్వరలో శాశ్వత పరిష్కారం

## కుప్పం నియోజకవర్గాన్ని రాబోయే ఐదు సంవత్సరాలలో ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు

## గాజుల ఖాదర్ బాషా కుప్పం నియోజకవర్గం పరిశీలకులు

రాయల్ సొసైటీ కుప్పం సెప్టెంబర్ 25 : ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలో వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల నుంచి "ఇది మంచి ప్రభుత్వం"అనిపించుకోవడం జరిగిందనీ గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు బుధవారం నాడు రామకుప్పం మండలం నందు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ . నేడు రాష్ట్రవ్యాప్తంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. గతంలో వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి వారిని సొంత పనులకు ఉపయోగించుకుని ఇప్పుడు గాలికి వదిలేయడం జరిగిందన్నారు. చాలామంది నిరుద్యోగులు గత ఐదు సంవత్సరాలుగా డీఎస్సీ కోసం ఎదురు చూడడం జరిగిందని కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డిఎస్సీ కి నోటిఫికేషన్ ఇచ్చి మెగా డీఎస్సీ ద్వారా 16,437 టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలు ఎవరు ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో తిరిగి అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో ప్రతి పేదవాడు మూడు పూటలా భోజనం చేసి సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆకలి కేకలు అనేటివి ఉండవన్నారు. మొదటి విడతలో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించడం జరిగిందని రెండో విడతలో ప్రారంభించి పేదల ఆకలి బాధల నుంచి విముక్తి చేయడం జరిగిందన్నారు. ఈ మధ్య కూర్చునే భారతి వర్షాల వల్ల విజయవాడలో వరదల సంబంధించి ఆ ప్రాంతమంతా అతలాకుతలమైందని దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి 12 రోజులపాటు బస్సులో ప్రయాణించి వరద



బాధితులకు పూర్తి సహాయ సహకారాలు అందించడం జరిగింది అన్నారు. కేవలం కొద్ది రోజుల లోనే రాష్ట్ర యంత్రాంగాన్ని వరద బాధితులను ఆదుకునేందుకు నియమించి బాధితులకు త్వరితగతిన సహాయ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం వచ్చే దీపావళికి అర్హులైన ప్రతి ఇంటికి మూడు సిలిండర్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. గతంలో పెన్షన్లు కొందరికి మాత్రమే ఇచ్చే వాళ్ళని నేడు కుల మత ప్రాంత భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ మొత్తాన్ని పెంచి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు మేలు కలుగజేస్తుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని వివిధ కేటగిరీలకు చెందిన పెన్షన్లు వారి ఇంటి వద్దనే ప్రతినెల ఒకటో తేదీన వంద శాతం పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. త్వరలో కొత్త పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని నియోజకవర్గంలో అర్హులైన వికలాంగులు వితంతువులు పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కోట్లాదిమంది రైతులు ఉరి వేసుకునే విధంగా తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దుచేసి రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు, సర్వే రాళ్లపై గత నాయకుల ఫోటోలను తొలగించి ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామన్నారు. డ్వాక్రా మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసేందుకు వారికి ఐదు నుంచి పది లక్షల వరకు రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అర్హులందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని మండలాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఇల్లు మంజూరుకు సంబంధించి ఎన్నో అవకతవకలు జరిగాయని వాటన్నింటినీ సరిదిద్దడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో భూ ఆక్రమణలు జరిగాయని అవన్నీ తిరిగి స్వాధీనం చేసుకొని పేదలకు పంచడం జరుగుతుందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో కుప్పం నియోజకవర్గాన్ని గౌరవ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, రామకుప్పం మండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి మాజీ మండలాధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి మాజీ జెడ్పిటిసి మునుస్వామి మండల ప్రధాన కార్యదర్శి రాజసింహ క్లస్టర్ ఇంచార్జ్ రఫీ మైనార్టీ నియోజకవర్గం నాయకుడు పైరోజు సలాం ఆదిల్ చలపతి ఎండిఓ శ్రీనివాస్ బిజెపి జనసేన అధ్యక్షులు సర్పంచ్ మురళి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నాగోవనపల్లికి ఎమ్మెల్యే ఎంపీ మాజీ ఎమ్మెల్సీ రాక

## నాగోవనపల్లి మంజునాథ్



అమరావపురం రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 25: మండల పరిధిలోని నాగోనవపల్లి మరియు మద్దనకుంట గ్రామానికి స్థానిక మాడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి వారితోపాటు మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరవుతున్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నాగువనపల్లి మంజునాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మరియు చెట్లు నాటే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే, ఎంపీ మాజీ ఎమ్మెల్సీ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి, జనసేన నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం విజయవంతం చేయండి



అమరావపురం రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 25: మండల పరిధిలోని నాగవనపల్లి మరియు మధ్యాహ్న కుంట గ్రామాలలో ఇది మంచి ప్రభుత్వం మరియు చెట్లు నాటే కార్యక్రమానికి మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు మద్దనకుంట రఘు యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఉమ్మడి తెలుగుదేశం, బిజెపి ,జనసేన నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు.

# అక్టోబర్ 1న సామాజిక పెన్షన్లను వందశాతం పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ శ్రీ ధర్ చామకూరి



రాయల్ జర్నలిజం,రాయచోటి సెప్టెంబర్ 25: స్వర్ణాంధ్ర-2047 విజన్ ప్రజాభిప్రాయంలో స్వచ్ఛందంగా పాల్గొని సమ్మిళిత అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్ నందలి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి స్వర్ణాంధ్ర-2047, స్వచ్ఛతాహి సేవ, ఇది మంచి ప్రభుత్వం, సామాజిక పింఛన్ల పంపిణీ తదితర అంశాలపై... సబ్ కలెక్టర్లు, ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఈవోపీఆర్డీలు, ఎంఈఓలు, సిఆర్పిలు, వెల్ఫేరు, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, డిగ్రీ, ఇంటర్ కళాశాలల ప్రిన్సిపల్స్, పాఠశాల హెచ్ఎంలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయా అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో ఈనెల 26 నుంచి 28 వరకు స్వర్ణాంధ్ర-2047 విజన్ అంశంపై విద్యార్థులకు వ్యాస వక్తృత పోటీలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు కళాశాలల ప్రిన్సిపాల్స్ లను ఆదేశించారు. అదే సమయంలో నేడు, రేపు, ఎల్లుండి ప్రతి విద్యార్థి మరియు స్టూడెంట్ లకు స్వర్ణాంధ్ర-2047 విజన్ ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను వివరించి వారిలో అవగాహన పెంచి ఆన్లైన్ ద్వారా వారి అభిప్రాయాలను ఆలోచనలు పంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ఎంఈఓలు, సిఆర్పి లు, కళాశాలల ప్రిన్సిపాల్, పాఠశాల హెచ్ఎంలు, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ఈ విషయంలో విద్యార్థులకు గ్రామ మండల డివిజన్ జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేయాలన్నారు. స్వచ్ఛతాహి సేవా అంశంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. సచివాలయంలో పనిచేసే కార్యదర్శులు, అసిస్టెంట్లు అటు ప్రభుత్వానికి ఇటు కలెక్టర్కు కళ్ళు, చెవులుగా పనిచేయాలి. ప్రతి సోమ, గురువారం వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు ప్రతి పాఠశాలను తప్పనిసరిగా సందర్శించి మరుగుదొడ్ల శుభ్రతపై యాప్ లో వివరాలు, ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. ఇందులో వందశాతం లక్ష్యాలను సాధించాలని, దీనిని ఒక బరువుగా కాకుండా బాధ్యతగా నిర్వర్తించాలన్నారుపాఠశాలలకు వెళ్ళినప్పుడు మధ్యాహ్న భోజనాన్ని రుచి చూడాలని, గుడ్ల సరఫరాను, సైజును పరిశీలించాలని, అలాగే అక్కడ ఇతరత్రా ఏమైనా సమస్యలు ఉంటే నివేదించాలన్నారు. వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ల పనితీరును ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు స్వయంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఎంపీడీవోలు అందరూ తమ పనితీరును మెరుగుపరుచుకోవాలి. నిర్వర్తించాల్సిన విధుల పట్ల శ్రద్ధ ఉండాలి. ఇష్టపడి పని చేయాలి. మండలంలో జరుగుతున్న పనులు, కార్యక్రమాలలో ఎంత ప్రగతి సాధించాం, ఎంత పెండింగ్ ఉంది, వెనకబడడానికి కారణాలు ఏమిటి, సమస్య ఎక్కడ ఉంది, తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలను మండలాలలో పటిష్టంగా నిర్వహించాలి. ఇందులో ప్రాథమిక ప్రధానమైన విధి చెత్తను క్లియర్ చేయడం. భాగ్యదారి, క్లీన్లీనెస్ అంశాలలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించి... లక్ష్యం ఎంత, సాధించింది ఎంత, పెండింగ్ ఉన్నది ఎంత, కారణాలపై సమీక్షించి ప్రగతి సాధనకు కృషి చేయాలి. అక్టోబర్ 1లోగా ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. అక్టోబర్ 1న సామాజిక పింఛన్ల పంపిణీకి సంబంధించి ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆయా సచివాలయాలలోని సిబ్బందితో సమావేశమై ఏర్పాట్లను సమీక్షించాలన్నారు. ఎంపీడీవోలు ఈవోపీఆర్డీలు బ్యాంకర్లు పెన్షన్లకు అవసరమైన నగదును సెప్టెంబర్ 30వ తేదీకి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పెన్షన్లు పంపిణీ చేసే సచివాలయ ఉద్యోగులందరూ అక్టోబర్ 1 న ఉదయం ఐదున్నరకే లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి వందశాతం పింఛన్లు పంపిణీ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాల్లో తగు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సిపిఓ వెంకట పెద్దయ్య, డి ఆర్ డి ఏ పి డి సత్యనారాయణ, డీఈవో శివ ప్రకాష్ రెడ్డి, ఎల్ డి ఎం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిసిఆర్సి కార్డులపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 25: భూ యజమాని సంతకం లేకుండా సిసిఆర్సి కార్డులు ఇస్తామని మంత్రివర్గం చేసిన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి తెలిపారు పంటసాగు హక్కుపత్రం-2019 చట్టాన్ని సవరించకుండా ప్రకటన చేయడం వల్ల ఉపయోగం లేదని పేర్కొన్నారు. దీని అమలు కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, భూ యజమాని సంతకం తొలగించడంతోపాటు దీనికి సంబంధించిన విధి విధానాలను రూపొందించాలని, ఇందుకు ప్రత్యేకమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కౌలు రైతు సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ రంగ నిపుణులతో సమావేశాన్ని నిర్వహించాలని కోరారు.

# నియోజకవర్గంలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

## రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయల్ జర్నలిజం చిన్నమండెం, సెప్టెంబర్ 25:-రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. రాయచోటి నియోజకవర్గంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వీటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో పేదల భూములన్ని కొంతమంది బడా నాయకులు ఆక్రమించుకున్నారని అవన్నీ తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకు పంచిపెట్టడం జరుగుతుందన్నారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె రాయచోటి రాజంపేట నియోజక వర్గాలలో భూ ఆక్రమణలు ఎక్కువగా జరిగాయని వీటిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో ఎవరు కూడా భూ సమస్యలతో బాధపడకూడదని భూ బాధితుల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించి న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వివిధ సమస్యలపై ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు. సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

# ప్రతి గర్భిణీ స్త్రీ అంగనవాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాలు తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలి



రామసముద్రం సెప్టెంబర్ 25 రాయల్ జర్నలిజం: రామ సముద్రం మండలం కాపల్లి అంగన్వాడి కేంద్రం నందు పౌష్టిక మాస ఉత్సవము నిర్వహించారు. అదే విధంగా ఆర్ నడింపల్లి గ్రామం నందు అన్న ప్రాసన శ్రీ మంతాలు సిడిపిఓ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే షాజహాన్ భాష చేతుల మీదుగా నిర్వహించారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు అన్ని అంగన్వాడి కేంద్రాల్లోనూ పౌష్టిక మాస ఉత్సవం నిర్వహించడం జరుగుతుంది రక్తహీనతతో ఉన్న గర్భవతులు పిల్లలు తల్లులు కౌన్సెలింగ్ ఇవ్వడం పౌష్టికాహారం తీసుకోమని అందరికీ తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం పరిశుభ్రత గురించి తెలియజేశారు. ప్రీస్కూల్ టైమింగ్ 9 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు కార్యకర్తలు అందరూ పనిచేయాలి ప్రీస్కూల్ హాజరు శాతాన్ని కరెక్ట్ గా నమోదు చేసుకోవాలి నమోదైన వారికి ప్రీస్కూల్ హాజరు వేయాలి ఆన్లైన్లో కూడా అంతేమందికి హాజరు చూపించాలి అంగన్వాడీలో అందిస్తున్న పోస్టాహారాన్ని లబ్ధిదారులందరికీ అందించాలని సిడిపిఓ సుజాత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాంతమ్మ చంద్రకాంత సూపర్వైజర్లు అంగన్వాడి కార్యకర్తలు అందరూ హాజరైనారు.

# జిల్లాలోని అన్ని వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరైజేషన్ ప్రక్రియ 100% పూర్తవ్వాలి

## జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 25: అన్నమయ్య జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరైజేషన్ ప్రక్రియ 100% పూర్తవ్వాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాల్ నందు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లాలోని అన్ని మండలాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓ లు, సూపర్వైజర్లు, డిసిసిబి సీఈఓలతో సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార శాఖ అధికారి గురు ప్రకాష్, జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరైజేషన్ ప్రక్రియ పురోగతిపై జిల్లా సంయుక్త కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ. వ్యవసాయ సంఘాల కంప్యూటరైజేషన్ ప్రక్రియపై ఇప్పటివరకు మంచి పురోగతి



సాధించినందుకు సహకార సంఘాల అధికారులను మరియు సిబ్బందిని అభినందించారు. రాబోయే ఐదు రోజులు చాలా కీలకమని, ఇప్పటివరకు సాధించిన పురోగతిని కొనసాగించి వంద శాతం కంప్యూటరైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి గురు ప్రకాష్, డి సి సి బి సీఈవోలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మానవవాద సిద్ధాంతకర్త, అంత్యోదయ స్ఫూర్తిప్రదాత పండిట్ దీన్ దయాళ్



రాయల్ జర్నలిజం (ఒంటిమిట్ట) సెప్టెంబర్ 25: ఒంటిమిట్ట ( మం)పరిధిలోని బిజెపి కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు ఆధ్వర్యంలోబిజెపి సిద్ధాంతకర్త అంతోదయ స్ఫూర్తి ప్రదాత ఆయన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఖండ కార్య వాహక్ వేణుగోపాల్ రాజు మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమైన రాజకీయ నాయకుడు తన చివరి శ్వాస వరకు భరతమాత సేవకే అంకితమై పని చేసిన గొప్ప మానవతావాది ఏకాత్మతా మానవతా వాళ్ళ సిద్ధాంతకర్త అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత ఆయన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తికి తొలి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలి అని " ఆంత్యోదయ " ప్రేరణతో భారత సమగ్రాభివృద్ధికై కృషి చేసిన స్ఫూర్తిప్రదాత 'పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ' లుఅన్నారు వారి స్ఫూర్తితో గానే గతంలో వాజ్ పాయ్ ప్రభుత్వం గానీ నేడు నరేంద్ర మోడీ గారు ప్రభుత్వం గానీ దేశంలో చిట్టచివరి వ్యక్తికి ప్రభుత్వ ఫలాలు అందే విధంగా పనిచేస్తున్నాయని దీనంతటికీ వారి స్ఫూర్తి ప్రధాన కారణమని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి కార్యవర్గ సభ్యులు పాటూరు గంగిరెడ్డి వెంకటరమణ రాజు ప్రతాప్ రెడ్డి ప్రసాద్ అడ్వకేట్ రామదాసు సుబ్బారెడ్డి పాల్గొన్నారు

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# తెలంగాణలో మరో "కొలువుల జాతర"

హైదరాబాద్ : వైద్య ఆరోగ్యశాఖలో 633 ఫార్మసిస్ట్ గ్రేడ్-2 పోస్టుల భర్తీకి మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డుమంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు బోర్డు కార్యదర్శి గోపీకాంత్ రెడ్డి వివరాలు వెల్లడించారు. అభ్యర్థులు ఈ వచ్చే నెల 5 వ తేదీ నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అక్టోబరు 21 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు గడువు విధించారు. దరఖాస్తులో ఏమైనా పొరపాట్లు ఉంటే వాటిని ఎడిట్ చేసుకునేందుకు వచ్చే నెల 23 తేదీ నుంచి 24 తేదీ సాయంత్రం 5 గంటల వరకు అవకాశం కల్పించారు. నవంబరు 30 వ తేదీన కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో రాత పరీక్ష ఉంటుందని వెల్లడించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారిని మాత్రమే పరిగణలోకి తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. పబ్లిక్ హెల్త్, డీఎంఈ విభాగాల్లో 446 , తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో 185, ఎంఎన్ జే క్యాన్సర్ ఆసుపత్రిలో 2 పోస్టులు భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు పేస్కేల్ రూ. 31,040- రూ. 92,050 గా కేటాయించారు. డి-ఫార్మసీ, బీ-ఫార్మసీ, ఫార్మా-డీ పూర్తి చేసినవారు అర్హులుగా పేర్కొన్నారు. అలాగే తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ లో తప్పక రిజిస్ట్రేషన్ చేసి ఉండాలి. మరిన్ని వివరాలకు మెడికల్ రిక్రూట్ మెంట్ బోర్డు వెబ్ సైట్ ను సందర్శించాలని కోరారు.

# వైకాపాకు మరో షాక్.. మాజీ ఎమ్మెల్యే రాజీనామా



విశాఖపట్నం: వైకాపాకు మరో షాక్ తగిలింది. ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే, వుడా మాజీ ఛైర్మన్ ఎస్ఏ రెహ్మాన్ రాజీనామా చేశారు. ముస్లింల ప్రయోజనాల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం మంచి అడుగులు వేస్తోందన్నారు. ఎంసెట్ నిర్వహణలో వైకాపా పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాజీనామా లేఖను వైకాపా అధ్యక్షుడు జగన్‌కు పంపారు. ఇప్పటికే చాలా మంది ముఖ్యనేతలు వైకాపాను వీడారు. ముగ్గురు రాజ్యసభ ఎంపీలు సహా మరికొంతమంది ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావు ఇటీవల రాజీనామా చేయగా.. ఆర్.కృష్ణయ్య మంగళవారం గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే.

# ఆ బైక్ కోసం షోరూమ్‌ల వద్ద క్యూ కడుతున్న జనాలు..



అమరావతి :ప్రస్తుతం హోండా మోటార్ సైకిల్స్ మార్కెట్‌లో దుమ్మురేపుతున్నాయి. ఆ కంపెనీ నుంచి స్కూటర్ విభాగంలో హోండా యాక్టివా టాప్‌లో కొనసాగుతుండంగా.. హోండా షైన్ హీరో మోటోకార్ప్‌కి గట్టి పోటీని ఇస్తుంది. ప్రస్తుతం భారతీయ వినియోగదారులలో అత్యంత ప్రజాదరణ పొందిన ద్విచక్ర వాహనాలలో ఈ హోండా షైన్ ఒకటిగా ఉంది. ఈ హోండా షైన్ బైక్ రెండు వెర్షన్‌లలో మార్కెట్‌లో అందుబాటులో ఉంది. ఈ బైక్ గత 125 సీసీ విభాగంలో టాప్‌లో ఉండగా.. గత ఏడాది హోండా షైన్ 100 సీసీని ఆ కంపెనీ మార్కెట్‌లో ప్రవేశపెట్టింది. ఈ రెండు బైక్స్‌కి సంబంధించిన ఆగస్టు 2024 నెల సేల్స్ రిపోర్ట్ వెల్లడైంది. ఆ వివరాలు ఈ కథనంలో.. హోండా షైన్ రెండు వెర్షన్లు కలిసి 2024 ఆగస్టులో మొత్తం 1,49,697 యూనిట్లను విక్రయించింది. ఇదే బైక్ సేల్స్ 2023 ఆగస్టులో 1,14,142 యూనిట్లు గానే ఉంది. ఈ ఏడాది 35,555 యూనిట్లు ఎక్కువగా సేల్ అయ్యాయి. ఆగస్టు 2024లో అమ్ముడైన టాప్ 10 మోటార్ సైకిల్స్‌లో హోండా షైన్ మూడవ ద్విచక్ర వాహనంగా ఉంది. దేశంలోనే ఎక్కువగా అమ్ముడవుతున్న టూవీలర్స్‌లో హీరో స్ప్లెండర్, హోండా యాక్టివా వరుసగా తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. ఆ తర్వాత హోండా షైన్ మూడవ స్థానాన్ని ఆక్రమించింది. మేము ఇది వరకే చెప్పినట్లుగా, హోండా షైన్ రెండు వెర్షన్లు కలిపి ఈ మార్క్‌ని సాధించాయి. గత కొద్ది నెలల క్రితం వరకు కూడా హోండా షైన్ సేల్‌లో టాప్‌లో కొనసాగింది. ఈ హోండా షైన్ 125 123.94 సీసీ ఫోర్ స్ట్రోక్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 7.9 %జూం% పవర్‌ని, 11 %అఎ% గరిష్ట టార్క్‌ని ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజిన్ 5-స్పీడ్ గేర్ బాక్స్‌తో జతచేయబడి ఉంటుంది. ఈ హోండా షైన్ 125 వేరియంట్ ధరసు రూ .82,950 నుంచి రూ .86, 950 మధ్య ఉన్నాయి. ఇవన్నీ ఎక్స్ షోరూమ్ ధరలే. తక్కువ ధరలో హోండా షైన్‌ని కొనుగోలు చేయాలనుకుంటే మీరు 100సీసీ వెర్షన్‌ని ఎంచుకోవచ్చు. ఈ హోండా షైన్ 100 బైక్ 98.98 సీసీ ఫోర్ స్ట్రోక్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 5.43 ps శక్తిని, 8.05 %అఎ% గరిష్ట టార్క్‌ని ఉత్పత్తి చేస్తుంది. ఇది 110 సీసీ మోటార్ సైకిల్స్‌కి గట్టి పోటీని ఇస్తుంది. ఈ బైక్ ఇంజిన్ 4-స్పీడ్ గేర్‌బాక్స్‌తో జతచేయబడి ఉంటుంది. ఈ హోండా షైన్ 100 ధర రూ.66,600 (ఎక్స్-షోరూమ్)గా ఉంది. ఈ బైక్ ఒకే వేరియంట్‌లో మాత్రమే అమ్మకానికి అందుబాటులో ఉంటుంది. హోండా షైన్ 100 భారతీయ మార్కెట్‌లోనే అత్యంత చౌకైన మోటార్ సైకిల్‌గా ఉంది. కాబట్టి తక్కువ ధరలో మంచి ఫర్ఫామెన్స్ కోరుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్‌గా ఉంటుంది. షైన్ రెండు బైక్స్ లీటర్‌కి 55 కి.మీ నుంచి 65 కి.మీ కచ్చితమైన మైలేజీని అందిస్తాయి. అంతే కాకుండా షైన్ బైక్స్ కాంబీ బ్రేక్ సిస్టమ్‌తో వస్తుంది. ఇది అత్యవసరాల్లో ఉపయోగపడుతుంది. ఇంజిన్ స్టార్ట్/ స్టాప్ బటన్, సైడ్ స్టాండ్ ఇంజిన్ కటాఫ్ వంటి ఫీచర్లు ఇందులో ఉన్నాయి. ఈ బైక్ డిజైన్, ఫీచర్లు, మైలేజీలో మేటి కావడంతో సేల్స్‌లో సత్తా చాటుతోంది. డ్రైవ్‌స్పార్క్ తెలుగు వెబ్‌సైట్ ఆటోమొబైల్‌కి సంబంధించిన తాజా వార్తలను అందిస్తుంది. వివిధ సోషల్ మీడియాల ద్వారా సరికొత్త వార్తలను ఎప్పటికప్పుడు యూజర్లకు చేరవేస్తుంది. తాజా కార్ల వార్తలు, బైక్ వార్తలు, టెస్ట్ డ్రైవ్ రివ్యూల వీడియోల కోసం మా Facebook, Instagram, YouTube పేజీలతో కనెక్ట్ అవ్వండి. మీకు ఏదైనా వార్త నచ్చితే లైక్ చేయండి. కామెంట్ చేయడం మర్చిపోవద్దు. అలానే మీతోటి స్నేహితులతో ఈ వార్తను పంచుకోగలరు. ధన్యవాదాలు.

# భూ గమనాన్ని ప్రభావితం చేస్తున్న చైనా డ్యామ్



న్యూఢిల్లీ : ప్రపంచంలోనే అతిపెద్దదైన త్రీగోర్జెస్ డ్యామ్ వల్ల మానవాళికి ముప్పు పొంచి ఉందని బ్రిటన్ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల భూ గమనంలో మార్పులు సంభవిస్తున్నాయని, ఇది శ్రేయస్కరం కాదని హెచ్చరిస్తున్నారు. చైనాలోని యాంగ్జీ నదిపై సుమారు 2.33 కి.మీ పొడవు, 181 మీటర్ల ఎత్తులో త్రీగోర్జెస్ డ్యామ్‌ను నిర్మించారు. ఇది అందుబాటులోకి వచ్చిన తర్వాత యాంగ్జి నదిలో పెద్ద మొత్తంలో నీరు నిల్వ ఉన్న కారణంగా భూ పరిభ్రమణ వేగం 0.06 మైక్రో సెకెన్లు తగ్గిపోయిందని అప్పట్లో శాస్త్రవేత్తలు లెక్కలు కట్టారు. అంతేకాకుండా సూర్యుడి నుంచి భూమి దూరం 2 సెంటీమీటర్ల మేర దూరం జరిగిందని వెల్లడించారు. దీని ప్రభావం ప్రస్తుతం ఇంకా పెరుగుతోందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూమిపై భారీ మొత్తంలో ఏమైనా మార్పులు చోటు చేసుకున్నప్పుడు దాని ప్రభావం భూ గమనంపై పడుతుంది. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ 'నాసా' కూడా ఇదే విషయాన్ని పదే పదే చెబుతోంది. 2004లో హిందూ మహా సముద్రంలో భూ కంపం సంభవించి సునామీ వచ్చినప్పుడు భూ గమనంలో మార్పు స్పష్టంగా కనిపించింది. దీని ప్రభావంతో రోజు నిడివి సుమారు 2.68 మైక్రోసెకెన్లు తగ్గిపోయింది. ఇలాంటి పరిస్థితి త్రీ గోర్జెస్ డ్యామ్ వల్ల కూడా కలుగుతోందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. త్రీగోర్జెస్ డ్యామ్‌కు మూడు నదుల నుంచి నీరు వచ్చి చేరుతుంది. సుమారు 10 ట్రిలియన్ గ్యాలన్ల నీరు డ్యామ్‌లో నిల్వ ఉంటోంది. అంతభారీ మొత్తంలో ఒకచోట నీరు చేరడం భూమిపై ప్రభావం చూపిస్తోంది. అంతరిక్షం నుంచి సాధారణ కంటికి కనిపించే అతితక్కువ కట్టడాల్లో ఇది కూడా ఒకటి. ఈ డ్యామ్‌లో ఉత్పత్తి అయ్యే జల విద్యుత్తు 22,500 మెగావాట్లు.. అంటే ప్రపంచంలోనే అతిపెద్దవైన మూడు అణువిద్యుత్తు కేంద్రాల ఉత్పత్తికి దాదాపు సమానం. ఈ డ్యామ్ నీటి నిల్వ కారణంగా భూమి అడుగున ఒత్తిడి పెరిగి భూకంపాలు సంభవించే అవకాశముంది. ఈ ప్రాజెక్టు పనులను 1994లో ప్రారంభించి 2006లో పూర్తి చేశారు. డ్యామ్ నిర్మాణం కోసమే 114 పట్టణాలను, 1,680 గ్రామాలను చైనా నేల మట్టం చేసింది. ఫలితంగా 14 లక్షల మందికి పునరావసం కల్పించింది. యాంగ్జీ నదికి వరదలు వచ్చిన ప్రతిసారీ లక్షల మంది నిరాశ్రయులు అవుతూనే ఉన్నారు. వరద తీవ్రత పెరిగి ఈ డ్యామ్‌కు ఎటువంటి ప్రమాదం జరిగినా దిగువ ప్రాంతాలకు వినాశనం తప్పదు.

# భారత్‌లో అతిపెద్ద ఐపీఓకు సెబి గ్రీన్ సిగ్నల్.. ఎల్ఐసీ రికార్డు బ్రేక్!




అమరావతి : భారత స్టాక్ మార్కెట్‌లో అతిపెద్ద ఐపీఓకు రంగం సిద్ధమైంది. హ్యుందాయ్ మోటర్ ఇండియా ఓపీఓకు వస్తుంది. 25 వేల కోట్లు సమీకరించాలని ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే సెబీకి డ్రాఫ్ట్ పేపర్లు సమర్పించింది. రూ.25,000 కోట్లకు సెబీ ఆమోదం తెలిపింది. హ్యుందాయ్ మోటార్ ఐపీఓ అక్టోబర్‌లో లాంచ్ కానుంది. హ్యుందాయ్ ఐపీఓ 2.7 బిలియన్ డాలర్ల లిస్టింగ్‌తో ఎల్ఐసీ రికార్డును బద్దలు కొట్టగలదని అంటున్నారు. హ్యుందాయ్ మోటార్ దక్షిణ కొరియాకు చెందిన ఆటోమొబైల్ కంపెనీ. 2022లో ఐపీఓకు వచ్చిన ఎల్ఐసీ 21వేల కోట్లు సమీకరించింది. ఇప్పటివరకు స్టాక్ మార్కెట్‌లో ఇదే పెద్ద ఐపీఓ. హ్యుందాయ్ మోటార్ ఇండియా రాకతో ఎల్ఐసీ రికార్డు బ్రేక్ కానుంది. ఐపీఓలో 35 శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు రిజర్వ్ చేసేందుకు హ్యుందాయ్ ప్రణాళికలు వేస్తున్నట్టుగా తెలుస్తోంది. మరోవైపు సెబీ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాత స్విగ్గీ తన ఐపీవో పరిమాణాన్ని 1.4 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.11,700 కోట్లు) పెంచాలని భావిస్తోంది. స్విగ్గీ ఇప్పుడు సెబీకి అప్డేటెడ్ డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేయాల్సి ఉంటుందని, ఆఫర్ పరిమాణాన్ని పెంచడానికి అక్టోబర్ మొదటి వారంలో వాటాదారుల సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 2021లో ప్రారంభించిన జొమాటో రూ.9,375 కోట్ల ఇష్యూ కంటే స్విగ్గీ ఐపీఓ పెద్దదిగా ఉండనుంది. ఐపీవోలో 10 కంపెనీలు 2022 మే నుంచి పబ్లిక్ ఆఫరింగ్స్ కోసం అత్యధికంగా రూ.17,047 కోట్లు సమీకరించాయి. జొమాటో ఐపీఓ 2021లో వచ్చింది. లాంచ్ సమయంలో ఇన్వెస్టర్లు దీన్ని చూసి ఆకర్శితులయ్యారు. మరోవైపు 2023 ఆర్థిక సంవత్సరంలో రూ.4,179 కోట్లుగా ఉన్న కన్సాలిడేటెడ్ నష్టాన్ని 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.2,350 కోట్లకు తగ్గించుకున్నట్లు ఈ నెల ప్రారంభంలో ఇన్వెస్టర్లతో పంచుకున్న వార్షిక నివేదికలో స్విగ్గీ తెలిపింది.

# మాగుంట కుటుంబంలో విషాదం.. మాగుంట పార్వతమ్మ కన్నుమూత..



అమరావతి : టీడీపీ నేత, ఒంగోలు లోక్‌సభ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది.. ఒంగోలు మాజీ ఎంపీ, దివంగత ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి సతీమణి మాగుంట పార్వతమ్మ అనారోగ్యంతో కన్నుమూశారు. గత కొద్దిరోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతోన్న ఆమె.. చెన్నైలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.. అయితే, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇవాళ ఉదయం మృతిచెందారు.. దీంతో ఎంపీ మాగుంట ఇంట్లో విషాదం చోటు చేసుకుంది.. కాగా, మాగుంట పార్వతమ్మ కావలి శాసనభ్యురాలిగా కూడా పనిచేశారు. చాలా సున్నితమైన స్వభావం కలిగిన నేతగా.. అందరని ఆదుకునే మనిషిగా గుర్తింపు పొందారు. అయితే, ఇటీవలే మాగుంట సుబ్బారామిరెడ్డి కుమారుడు కన్నుమూశాడు.. ఇప్పుడు మాగుంట పార్వతమ్మ చనిపోవడంతో.. ఆ కుటుంబంలో వరుస మరణాలు సంభవించి.. విషాదం నెలకొంది. కాగా, నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెంలో బెజవాడ రామారెడ్డి దంపతులకు 1947 జూలై 27న జన్మించారు పార్వతమ్మ.. ఆమె కస్తూరి దేవి బాలికల పాఠశాల నుండి పాఠశాల విద్యను అభ్యసించింది. ఇక, 19 ఫిబ్రవరి 1967న మాగుంట సుబ్బరామ రెడ్డితో పార్వతమ్మ వివాహం జరిగింది.. 1996 భారత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఒంగోలు నుండి పోటీ చేసి గెలిచి 11వ లోక్‌సభకు ఎంపీగా ఎన్నికయ్యారు.. మాగుంట పార్వతమ్మ 2004లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కావలి శాసనసభ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు..

# బఫర్ జోన్‌లో ఇండ్లు ఉన్న వారికి పునరావాసం.. సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం



హైదరాబాద్ : మంగళవారం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ పై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఐఏఎస్ ఆమ్రపాలి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, దాన కిశోర్, ఎన్వీఎస్ రెడ్డి, సర్ఫరాజ్ అహ్మద్ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు. ఇందులో అధికారులతో చర్చించి సీఎం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా మూసీ బాధిత ప్రజలకు అద్భుతమైన పునరావాస పథకం తీసుకురావాలని నిర్ణయించారు. అలాగే బఫర్ జోన్ లో నివసించే కట్టడాలకు RFCTLARR చట్టం ప్రకారం, భూమి పట్టాదారుకు, భూమి విలువను బట్టి పరిహారం అందించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా బఫర్ జోన్‌లో ఇండ్లు ఉన్న ప్రజలకు, డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. సమీక్షలో భాగంగా ఏ ఒక్క సామాన్యుడికి కూడా అన్యాయం జరగొద్దని సీఎం చెప్పినట్లు తెలిసింది. ఆక్రమిత చెరువులు, నాలాలతో పాటు.. మూసీ పరివాహక ప్రాంతాల పరిధిలో నివసించే అర్హులైన పేదల వివరాలు సేకరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం లేదా ఇతర ప్రత్యామ్నాయం చూపి వారికి భరోసా ఇచ్చే ప్రయత్నం చేయాలని అధికారులకు సూచించారు. ఇక ఔటర్ లోపల ఉన్న చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలకు గురి కాకుండా పర్యవేక్షించేందుకు చెరువుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులో భాగంగా 16 వేల ఇండ్ల నిర్మాణం చేపట్టాలని, దీనిపై త్వరలోనే జీవో విడుదల చేస్తామని అన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో 10,200 మంది ప్రజలు ఉంటున్నట్లు సర్వే ద్వారా గుర్తించిన ప్రభుత్వం.. వారందరికీ పునరావాసం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అలాగే మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ ప్రాజెక్టులో భాగంగా రేపటి నుండి అధికారులు రంగంలోకి దిగి, మూసి పరిసర ప్రాంతాల్లో పర్యటించనున్నారు. వీరంతా.. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ కలెక్టర్ల ఆధ్వర్యంలో రేపటి నుంచి ఇంటింటికి వెళ్లి..

# రాయితీ విత్తన ఉలవలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే షాజహాన్ భాష



రామ సముద్రం. సెప్టెంబర్ 25 రాయల్ జర్నలిజం. ఆర్ నడింపల్లి పంచాయతీలో బుధవారం ఎమ్మెల్యే షాజహాన్ భాష చేతుల మీదగా ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడీ ఉలవ విత్తనాలను రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదగా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ కుమార్ తన సిబ్బందితో అందించారు. భూమి కలిగిన ప్రతి రైతు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సంక్షోభంలోనూ సంక్షేమం అభివృద్ధికి రెక్కలు : ఎమ్మెల్యే షాజహాన్ భాష



రామసముద్రం. సెప్టెంబర్ 25 రాయల్ జర్నలిజం. రామసముద్రం మండలం ఆర్ నడింపల్లి పాఠశాల ఆవరణంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే షాజహాన్ భాష హాజరయ్యారు. టిడిపి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో టిడిపి,జనసేన, బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికారు. బాణాసంచా బళ్లారి డ్రమ్స్ వాయిస్ తో ఆనందోత్సాహంలో ఎమ్మెల్యే తొలిసారిగా తమ గ్రామంలోకి రావడంతో సంబరాలు చేసుకున్నారు. అనంతరం వేదిక వద్ద ఏర్పాటుచేసిన జ్యోతి జ్వాలన చేసి ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏవో రమణ గుండెపోటుతో మరణించడంతో అతని ఆత్మ శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వంద రోజులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంత ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 100 రోజులవుతుండగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వంలో మూడు వేల రూపాయలు అందిస్తున్న పింఛన్ను కోడు వెలువడిన క్షణం నుంచి మార్చి నుంచినే నాలుగు వేల రూపాయలతో అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన మాట ప్రకారం పెన్షన్ అందించారని తెలిపారు. విజయవాడలో వరదకి ముంపుకు గురి కావడంతో ఒక ముఖ్యమంత్రి కలెక్టరేట్లోనే పడుకొని సహాయ సహకార చర్యలను అందించాలని తెలిపారు. మీ తరపున నా తరపున మదనపల్లి నుంచి దాదాపు నాలుగు లారీలకు గ్యాస్ స్టవ్ నుంచి నిత్యవసర సరుకుల వరకు తీసుకెళ్లి అందించడం జరిగిందన్నారు. ఉద్యోగులకు ఒకటో తారీకున జీతాలు అందిస్తున్న ప్రభుత్వమని తెలిపారు. గత ప్రభుత్వంలో ఓట్లేసి గెలిపించుకున్న ఎమ్మెల్యే ఎంపీని కలవాలంటే ప్రజలు చాలా ఇబ్బంది పడేవారు అని తెలిపారు. నా పాలన అలా ఉండదని నేరుగా ప్రజల దగ్గరికి వస్తానని తెలిపారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యను తద్వార పరిష్కరించాలని తెలిపారు. అనంతరం ప్రజా దర్బార్ లో వచ్చిన అర్జలను స్వయంగా ఎమ్మెల్యేని స్వీకరించారు. వాటిని వెంటనే అధికారులు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్,బిజెపి మండల అధ్యక్షుడు ఆనంద్ కుమార్, జనసేన మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, విద్యాసాగర్, రాటకొండ మధుబాబు,జనసేన నాయకులు దారం అనిత,శ్రీరామ్ ఆంజనేయులు,రాజస్వామి, మాజీ టిడిపి అధ్యక్షుడు కృష్ణంరాజు,చిన్ను స్వామి,మాజీ జెడ్పిటిసి శివశంకర్, నాగరాజా, సీనప్ప, మాలే నత్తం రూపేష్ రెడ్డి,సీతారామస్వామి, ఆర్ నడుంపల్లి రమేష్, వాలిరెడ్డి, శివ డాక్టర్,బలిజిపల్లి సర్పంచ్ తిప్పన్న మాజీ,జనసేన నాయకులు క్రాంతి, కమ్మవారిపల్లి సర్పంచ్ ఇంజమ్ వెంకటరమణ, శివారెడ్డి,జావిద్ భాష,జయరాజు, బాలాజీ,పెద్దిరెడ్డి, రెడ్డప్ప రెడ్డి, రమణ, ఈశ్వరప్ప,మోహన్,సోము,బిజెపి నాయకులు కృష్ణమూర్తి,శ్రీనివాసులు, అల్తాఫ్, కృష్ణప్ప,ఎంపీడీవో భాను ప్రకాష్, డిటి శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ కుమార్, ఏపీవో గౌరీశంకర్,ఏపీఎం సుబ్రహ్మణ్యం, ఎస్సై వెంకటసుబ్బయ్య, విద్యుత్ శాఖ ఏఈ మస్తాన్ వల్లి, హౌసింగ్ అధికారులు, అన్ని శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు టిడిపి బిజెపి జనసేన కార్యకర్తలు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కిమ్ 'చెత్త' చెలగాటం.. విమానాలకు ప్రాణ సంకటం..!

న్యూఢిల్లీ : ఉత్తరకొరియా పంపించే చెత్త బెలూన్లను తొలుత చిన్న సమస్యే అనుకొన్నారు. కానీ, రానురాను అది దక్షిణ కొరియా వైమానిక రంగానికి సంకటంగా మారింది.ఆ బెలూన్ల కారణంగా జూన్ నుంచి తమ రాజధాని సియోల్‌కు చెందిన రెండు విమానాశ్రయాల్లోని రన్‌వేలను పలుమార్లు మూసేయాల్సి వచ్చిందని ఆ దేశ చట్టసభ సభ్యులు ఆందోళన వ్యక్తంచేశారు.జూన్ 1 నుంచి ఇచియాన్, గింపో ఎయిర్ పోర్టుల్లో కొన్ని లేదా మొత్తం రన్‌వేలను దాదాపు 20 రోజుల్లో మూసివేయాల్సి వచ్చిందని ఆ దేశ డెమోక్రటిక్ పార్టీ సభ్యుడు యంగ్ బూ నామ్ పేర్కొన్నారు. ఆ సమయంలో టేకాఫ్‌లు, ల్యాండింగ్‌లు సమస్యాత్మకంగా మారాయని తెలిపారు. మొత్తం 413 నిమిషాలు (ఆరు గంటలకు పైగా) తమ వైమానిక సేవలకు అంతరాయం ఏర్పడిందని చెప్పారు. ఇచియాన్ ప్రపంచంలోనే అత్యంత బిజీగా ఉండే ఎయిర్‌పోర్టుల్లో ఐదో స్థానంలో నిలుస్తుంది.మే చివరివారం నుంచి ఉత్తరకొరియా వేల సంఖ్యలో చెత్త నింపిన బ్యాగ్‌లు కట్టిన బెలూన్లను దక్షిణ కొరియా గగనతలంలోకి వదులుతోంది. తాజాగా వీటి సంఖ్య 5,500 దాటేసిందని అంచనా. ఈ బెలూన్లలో ప్రచార కరపత్రాలు వంటివి కూడా ఉన్నాయి. ఈ బుడగలు ఒక దేశాధ్యక్షుడి నివాస ప్రాంగణంలో కూడా కూలి సంచలనం సృష్టించాయి. మరోసారి ఎయిర్‌పోర్ట్ రన్‌వేపై పడటంతో అధికారులు పరుగులుపెట్టాల్సి వచ్చింది. ఒక్క జూన్ 26వ తేదీనే ఏకంగా ఇచియాన్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ రన్‌వేను దాదాపు మూడు గంటలు మూసివేయాల్సి వచ్చింది. ఇదే ఎయిర్‌పోర్టులో సోమవారం మరో 90 నిమిషాల అంతరాయం ఏర్పడింది. ఇక గింపో ఎయిర్‌పోర్టులో దేశీయ విమానాలను నడుపుతారు. ఉ.కొరియా చెత్త బెలూన్ల కారణంగా ల్యాండింగ్ ఆలస్యం, మార్గం మళ్లింపు భయాలతో అత్యధిక ఇంధనాన్ని విమానాలు తీసుకెళ్లాల్సి వస్తోంది.మే నెల నుంచి రెండు వేల బెలూన్లను పంపినట్లు తెలుస్తోంది. వాటికి ఉన్న బ్యాగుల్లో వాడి పడేసిన ప్లాస్టిక్ బాటిళ్లు, బ్యాటరీలు, పాడైన షూలు, కాగితాలతో కూడిన చెత్త ఉంది. కొన్ని బెలూన్లలో మురుగుమట్టి, జంతు విసర్జన కూడా ఉండటం గమనార్హం. 2016లోనూ ఇలా కిమ్ సర్కారు బెలూన్లను పంపగా.. వాటి కారణంగా దక్షిణ కొరియాలో కొన్ని కార్లు, ఆస్తులు దెబ్బతిన్నాయి.

# ఆ 30 వేల మంది అమ్మాయిల ఆచూకీ ఏదీ? : కేఏ పాల్



అమరావతి : తిరుపతి లడ్డూ వివాదం నేపథ్యంలో ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దీక్ష చేస్తున్నారు. పవన్ కల్యాణ్ దీక్షపై కేఏ పాల్ స్పందించారు. ఎందుకోసం మీరు దీక్ష చేస్తున్నారు పవన్ కల్యాణ్ అంటూ ఆయనను ప్రశ్నించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లడ్డూ కాంట్రవర్సీని కావాలనే పెద్దదిగా చేస్తున్నారు. పవన్ కల్యాణ్ మీరెందుకు దీక్ష చేస్తున్నారో నాకు అర్థం కావడంలేదు. మరి మీరు స్టీల్ ఫ్లాంట్ ను సీక్రెట్ గా ఎందుకు అమ్మేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ప్రయత్నాలు కొనసాగుతున్నాయని నాకు ఈరోజు తెలిసింది. రూ. 8 లక్షల కోట్ల స్టీల్ ఫ్లాంట్ ను కాపాడుతానంటూ నాడు ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ మాట్లాడారు కదా.? ఇప్పుడెందుకు స్టీల్ ఫ్లాంట్ గురించి మాట్లాడటంలేదు?అదేవిధంగా ఏపీలో 30 వేల మంది అమ్మాయిలను ఎత్తుకెళ్లిపోయారని, వాళ్ల ఆచూకీ ఇంకా తెలియడంలేదని.. మీరు అధికారంలోకి వస్తే ఫైట్ చేస్తానంటూ నాడు పేర్కొన్న పవన్ కల్యాణ్ ఇప్పుడెందుకు మాట్లాడటంలేదు. పవన్ కల్యాణ్ ముందు నువ్వు.. తప్పిపోయిన 3%శీ% వేల మంది అమ్మాయిల ఆచూకీ తెలియాలంటూ దీక్ష చెయ్.. లేదా నోరుమూసుకుని మౌనవ్రతం పాటించు. ఎవరు ఏదిపడితే అది రాసినచ్చిన ఆ స్క్రిప్ట్ ను చదవొద్దు తమ్ముడూ. నేను ఒక గ్లోబల్ ప్రెసిడెంట్ గా.. నీకన్న వయస్సులో పెద్ద వ్యక్తిగా.. స్పిరిచువల్ లీడర్ గా నేను నీకు సలహా ఇస్తున్నాను. నా సలహాను పాటిస్తే నువ్వు చరిత్ర హీనుడిగా ఉండవ్.. చరిత్ర హీరోగా మిగులుతావు. ప్రజలకు మేలు చేసే విధంగా వ్యవహరించు.. లేదా డిప్యూటీ సీఎం పదవికి రాజీనామా చేసి చక్కగా సినిమాల్లోకి వెళ్లు. నీకు ఉపయోగముంటది.. మంచి పేరు వస్తది.ఏపీకి ప్రత్యేక హోదా గురించి నేను ఫైట్ చేస్తున్నాను.. రండీ ఢిల్లీ వెళ్లి కొట్లాడుదామంటే మీరెవరూ స్పందించరేందీ పవన్ కల్యాణ్.? ఏపీ రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే ప్రత్యేక హోదా మీకు వద్దా? తిరుపతిని యూనియన్ టెర్రీటరీగా చేయాలని కేంద్ర పెద్దలతో ఇప్పుడే మాట్లాడా. ఈ విషయమై త్వరలోనే ప్రధానిని కలువబోతున్నా. అర్థం చేసుకో తమ్ముడూ శాంతిని నెలకొలుపుదాం.. యుద్ధాలు వద్దు తమ్ముడూ. అసలు ఇంతకు మీరిచ్చిన హామీలు అమలు చేయడంలో ఫేయిలైనందుకా..? ఈ లడ్డూ వివాదం?లేదా స్టీల్ ఫ్లాంట్ ను సీక్రెట్ గా అమ్మేసేందుకా ఈ లడ్డూ కాంట్రవర్సీ.?. ప్రత్యేక హోదాపై మీరెందుకు మాట్లాడటంలేదు. నేను ఇన్నిరోజుల నుంచి ఫైట్ చేస్తూనే ఉన్నాను. కానీ, మీరెవరూ ఈ విషయంపై ఏం మాట్లాడటంలేదు. ప్రత్యేక హోదా వస్తే ఏపీలోని 6 కోట్ల ప్రజల కష్టాలు తీరుతాయి. రాష్ట్రం అద్భుతంగా అభివృద్ధి చెందుతుంది. గుర్తుపెట్టుకోండి.. మిమ్మల్ని హెచ్చరిస్తున్నా.. ఈ విధంగా వ్యవహరిస్తున్న మిమ్మల్ని ఎట్టి పరిస్థితుల్లో వదలబోనూ. రేపు మీరు తిరుపతి యూనియన్ టెర్రీటరీకి సంబంధించిన న్యూస్ వినబోతున్నారు' అంటూ కేఏ పాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బొత్సకు తమ్ముడు ఝలక్, జనసేనలోకి అడుగులు..



అమరావతి : వైసీపీలో ఏం జరుగుతోంది? ఆ పార్టీ పనైపోయిందా? నేతలు తట్టా బుట్టా సర్దుకుంటున్నారా? నేతలు ఎందుకు బయటకు వస్తున్నారా? అంతర్గత కలహాలు కారణమా? రోజుకో నేత ఫ్యాన్ పార్టీకి ఎందుకు గుడ్ బై చెప్పేస్తున్నారు? తాజాగా బొత్స సోదరుడు జనసేనలోకి వెళ్లేందుకు ముహూర్తం ఫిక్స్ చేసుకున్నారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత నేతలు వలస పోతున్నారు. నేతలను ఎప్పటికప్పుడు అలర్ట్ చేయాల్సిన అధినేత బెంగుళూరులో మకాం పెట్టడంతో చెదిరిపోతున్నారు. పైగా నాయకుడు అనేవాడు ప్రజల్లో నుంచి రావాలన్న జగన్ మాట.. నేతలను ఎక్కడో గుచ్చుకుంది. దీంతో ఫ్యాన్ పార్టీ నుంచి వలసలు కంటిన్యూ అవుతున్నాయి.ఈ జాబితాలో మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ సోదరుడు లక్ష్మణరావు పార్టీ మారాలని నిర్ణయించుకున్నారు. వైసీపీ, సోదరుడితో ఉంటే లైఫ్ ఉండదని భావించారో ఏమో తెలీదుగానీ, ఫ్యాన్ పార్టీకి దూరం కావాలని నిర్ణయించు కున్నారు. అక్టోబరు మూడున జనసేన పార్టీలోకి చేరాలని నిర్ణయించుకున్నాడు.2019 ఎన్నికల్లో వైసీపీ విజయనగరం జిల్లా క్లీన్ స్వీప్ చేయడానికి బొత్స సత్తిబాబు ఫ్యామిలీ ఎంతో కృషి చేసింది. తమ్ముడు అప్పలనరసయ్య, లక్ష్మణరావు మేనల్లుడు చిన్న శ్రీను ఎవరి ప్రయత్నాలు వారు చేశారు సక్సెస్ అయ్యారు. బొత్స మంత్రి కాగా, అప్పల నర్సయ్య ఎమ్మెల్యే అయ్యాడు, మేనల్లుడు జెడ్పీ ఛైర్మన్ అయ్యారు.2024 ఎన్నికల తర్వాత పార్టీలో అంతర్గత విభేదాలు మొదలయ్యాయి. బొత్స ఫ్యామిలీలో అంతర్గత చిచ్చు మొదలైంది. దీంతో ఎన్నికల ముందు బొత్స లక్ష్మణరావు నెల్లిమర్ల జనసేన అభ్యర్థి లోకం మాధవి సపోర్టు చేయడం, ఆమె గెలవడం జరిగిపోయింది. ఆ తర్వాత నేరుగా ఎమ్మెల్యేను వెళ్లి కలిశారు. రాజకీయాలపై చర్చించారు.జనసేనలోకి చేరాలని నిర్ణయించు కున్నట్లు ఎమ్మెల్యేతో లక్ష్మణరావు వెల్లడించారు. ఇప్పుడు చేరితే వచ్చే ఎన్నికల నాటికి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకోవాలనే ఆలోచన ఆయనున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారట.విజయనగరం జిల్లాలో పొలిటికల్ టాక్ మరో విధంగా ఉంది. వైసీపీలో కష్టమని భావించి కావాలనే బొత్స సత్తిబాబు తన తమ్ముడ్ని జనసేనలోకి పంపిస్తు న్నారని అంటున్నారు. కొద్దిరోజులుగా ఆ జిల్లాలో నేతలు సైతం ఇదే విధంగా చర్చించుకుం టున్నారట. రాబోయే రోజుల్లో ఆ పార్టీ నుంచి ఇంకెంతమంది నేతలు మిగతా పార్టీల వైపు వెళ్తారో చూడాలి.

# ఖాళీగా నడుస్తోన్న సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్.. రైల్వే షాకింగ్ నిర్ణయం



అమరావతి : భారతీయ రైల్వేలోకి వందేభారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లు ఎంట్రీ ఇచ్చిన తర్వాత ప్రయాణీకుల నుంచి ఊహించని స్పందన లభిస్తోంది.వందేభారత్ రైలు అందుబాటులోకి వచ్చిన ప్రతి చోటా ప్రయాణీకుల తాకిడి విపరీతంగా పెరిగింది. చక్కటి వసతులు, త్వరగా గమ్యస్థానాలకు చేరే అవకాశం ఉండటంతో వందేభారత్ రైళ్లలో ప్రయాణించేందుకు ప్యాసింజర్లు మొగ్గు చూపుతున్నారు. దేశం అంతా వందేభారత్ రైళ్లకు మంచి డిమాండ్ ఉన్నా.. ఇటీవల ప్రారంభించిన సికింద్రాబాద్-నాగ్ పూర్ వందేభారత్ ఎక్స్ ప్రెస్ పరిస్థితి మరోలా ఉంది. ఈ రైలు దాదాపు ఖాళీ కోచ్‌లతో నడుస్తోంది. 80 శాతానికి పైగా సీట్లు ఖాళీగా ఉంటున్నాయి. తెలంగాణలో ప్రారంభించిన ఐదవ వందే భారత్ రైల్లో ప్రయాణించేందుకు ప్యాసింజర్లు ఆసక్తి చూపించకపోవడంతో రైల్వే అధికారులు షాక్ అవుతున్నారు.

**సెప్టెంబర్ 16న సికింద్రాబాద్-నాగ్ పూర్ వందేభారత్ ఎక్స్ ప్రెస్ ప్రారంభం**

తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ప్రజలు పెద్ద సంఖ్యలో రైల్వే ప్రయాణం చేస్తుంటారు. ఈ నేపథ్యంలో ఈ రూట్ లో సెప్టెంబర్ 16న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలును ప్రారంభించింది కేంద్ర ప్రభుత్వం. రెండు రాష్ట్రాల నడుమ ఆర్థిక సంబంధాలను మరింత మెరుగుపరచాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్రలోని విదర్భ, తెలంగాణలోని రామగుండం, కాజీపేట, సికింద్రాబాద్ పారిశ్రామిక కేంద్రాలతో అనుసంధానిస్తూ ఈ రైలును ప్రవేశపెట్టింది. ఈ ప్రాంతాల మధ్య వ్యాపార సంబంధాలను సులభతరం చేసేందుకు ఈ రైలును తీసుకొచ్చింది. దీనికి ప్రయాణీకుల నుంచి కనీస స్పందన రాకపోవడం పట్ల అధికారులు అవాక్కయ్యారు. రెండు వైపులా 80% ఖాళీగా నడవడంతో ఆశ్చర్యపోతున్నారు. సికింద్రాబాద్-నాగ్ పూర్ వందేభారత్ ఎక్స్ ప్రెస్ ప్రారంభం నుంచి పరిస్థితి ఇలాగే ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ రైలులో మొత్తం 1,440 సీట్లు ఉన్నప్పటికీ 1,200 సీట్లకు పైగా ఖాళీగా ఉంటున్నట్లు అధికారులు వెల్లడించారు. 88 సీట్లు ఉన్నరెండు ఎగ్జిక్యూటివ్ క్లాస్ కోచ్‌లలో 10కి కాస్త అటు ఇటుగా ప్రయాణికులు రిజర్వేషన్లు చేసుకుంటున్నట్లు తెలిపారు.

**బెంగళూరు, చెన్నై, విశాఖ రైళ్లకు ఫుడ్ డిమాండ్**

అటు సికింద్రాబాద్ నుంచి బెంగళూరు, చెన్నై, విశాఖపట్నం వెళ్లే వందే భారత్ రైళ్లు ఫుల్ డిమాండ్‌తో నడుస్తున్నాయి. అన్ని వందేభారత్ రైళ్లలో ఆక్యుపెన్సీ రేట్లు 90 శాతం నుంచి 100 శాతం మధ్య ఉన్నాయి. విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ టిక్కెట్లు వెయిటింగ్ లిస్ట్ లో ఉండటం విశేషం.

**సికింద్రాబాద్-నాగ్ పూర్ కోచ్ లు తగ్గించే అవకాశం?**

సికింద్రాబాద్-నాగ్‌పూర్ వందే భారత్ ఎక్స్ ప్రెస్ 7.15 గంటల్లో గమ్యాన్ని చేరుకుంటుంది. ఈ రైలులో రెండు ఎగ్జిక్యూటివ్ క్లాస్ కోచ్‌లు, 18 చైర్ కార్ కోచ్‌లు ఉన్నాయి. అన్నీ కలిపి 1,440 సీట్లు ఉన్నాయి. ఈ రైలు కాజీపేట, రామగుండం, బల్హార్షా, చంద్రాపూర్, సేవాగ్రామ్‌లలో స్టాఫ్ లు ఉన్నాయి. ఈ ట్రైన్ కు అనుకున్న స్థాయిలో డిమాండ్ లేకపోవడంతో కోచ్‌ల సంఖ్యను తగ్గించాలని భావిస్తున్నారు రైల్వే అధికారులు. ప్రస్తుతం ఈ రైలు 20 కోచ్ లు ఉండగా, ఎనిమిదికి తగ్గించి, 500 సీట్లకు పరిమితం చేయాలని ఆలోచిస్తున్నారు.

# తిరుపతి లడ్డూ వివాదం నేపథ్యంలో.. యూపీ సీఎం యోగి కీలక నిర్ణయం



న్యూఢిల్లీ :ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంపై వివాదం ముదురుతోంది. శ్రీవేంకటేశ్వర స్వామికి ప్రసాదంగా సమర్పించిన ప్రసాదంలో కల్తీ జరిగినట్లు వచ్చిన వార్తలు ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి.లడ్డూల్లో జంతువుల కొవ్వు కలపడంపై సాధువులు, సన్యాసులు తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. ఈ లడ్డూ వివాదానికి సంబంధించి సనాతన ధర్మ బోర్డును ఏర్పాటు చేయాలనే డిమాండ్ వచ్చింది. తాజాగా.. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం మధురకు చెందిన ఫుడ్ సేఫ్టీ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ విభాగం , బృందావనం తదితర ప్రాంతాల్లోని ధార్మిక క్షేత్రాలకు సమీపంలోని 15 దుకాణాల నుంచి 43 ఆహార పదార్థాల నమూనాలను సేకరించింది. కల్తీ పదార్థాలను వాడుతున్నారనే అనుమానంతో లక్నోలోని స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీకి 'పేడా' (ఒక రకమైన స్వీట్) నమూనాను పరీక్షల నిమిత్తం పంపింది. ఎఫ్ఎస్‌డిఎ అసిస్టెంట్ కమిషనర్ ధీరేంద్ర ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ.. సోమవారం మధుర, బృందావన్‌లలో నిర్వహించిన నమూనా ప్రచారంలో 15 మంది వ్యాపారుల నుంచి మొత్తం 43 నమూనాలను సేకరించినట్లు తెలిపారు. మిఠాయిలు, పాలు, పనీర్, పెడా, బర్ఫీ, మిల్క్ కేక్, రసగుల్లా, సోన్‌పాప్డి, ఇతర స్వీట్లు మసాలా దినుసులతో తయారుచేసిన వస్తువులను లాబ్ కు పంపించారు. వాటిలో 42 స్టాండర్డ్‌లో ఉన్నట్లు గుర్తించామని, అయితే 'పెడా' నమూనాను పరీక్ష కోసం లక్నోకు పంపామని ఆయన చెప్పారు. ఆలయాల చుట్టుపక్కల ఉన్న దుకాణాల నుంచి ఆదివారం, సోమవారాల్లో అన్ని నమూనాలను సేకరించినట్లు తెలిపారు.ఇదిలా ఉండగా.. మార్కెట్‌లో నెయ్యిలో కల్తీ జరుగుతోందన్న అంశాన్ని లక్నోలోని పురాతన మంకమేశ్వర దేవాల యం అధిపతి మహంత్ దేవ్యగిరి లేవనెత్తారు. బయటి నుంచి తెచ్చిన ప్రసాదాన్ని మంకమేశ్వరా లయంలో సమర్పించబోమని మహంత్ దేవయగిరి స్పష్టం చెశారు. ప్రజలు ఇంట్లో తయారుచేసిన ప్రసాదం తీసుకువస్తేనే దేవుడికి నైవేద్యంగా పెడతారు. అలాగే, భక్తులు స్వామికి పొడి ప్రసాదాన్ని సమర్పించవచ్చన్నారు. సనాతన ధర్మ బోర్డును దేశం, రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే, నగరంలోని ప్రధాన ఆలయాల మహంతులు, ప్రధాన అర్చకులను కూడా చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ బోర్డుకు న్యాయపరమైన అధికారం రావాలనే డిమాండ్ ను కూడా లేవనెత్తారు. దీనితో పాటు, మతపరమైన ప్రదేశాలలో (ఆలయాల్లో) ప్రసాదంగా విక్రయించే వస్తువులపై విచారణ జరపాలని మహంత్ దేవ్యగిరి డిమాండ్ చేశారు. ఇందులో అవినీతిపరులు ఎలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారో విచారణ చేపట్టాలన్నారు. విచా రణలో అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ కి లేఖ రాశారు. మహంత్ దేవ్యగిరి తన డిమాండ్ల లేఖను సీఎం యోగి పేరిట సోమ వారం లక్నో డీఎం సూర్యపాల్ గంగ్వార్‌కు అందజేశారు.

# పుతిన్ తనంతటతాను ఆగరు.. జెలెన్‌స్కీ కీలక వ్యాఖ్యలు



న్యూయార్క్: రెండేళ్లకుపైగా సాగుతోన్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందా అని ప్రపంచమంతా ఎదురుచూస్తోంది. ఈ యుద్ధాన్ని పూర్తిగా ముగించేందుకు రెండోదఫా శాంతిసదస్సు ను నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నామని, దానికి ఇప్పటికే భారత్‌ను ఆహ్వానించామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు.ఐరాస భద్రతా మండలి సమావేశంలో భాగంగా ఆయన ప్రసంగించారు. ఎన్నో అంతర్జాతీయ నేరాలకు పాల్పడుతోన్న రష్యా అధ్యక్షుడు పుతిన్.. తనంతట తాను ఆగరని విమర్శించారు.''రష్యా యుద్ధాన్ని ఆపాలని నిజంగా కోరుకుంటే ఏం చేయాలో అందరికీ తెలుసు. అందుకోసం ఎలాంటి అనవసర విభజనలు సృష్టించకుండా ఐక్యతతో పనిచేయడం ఆవశ్యకం. యుద్ధాన్ని పూర్తిగా ముగించడానికి రెండోదఫా శాంతి సదస్సు నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఆ సదస్సుకు యూఎన్ ఛార్టర్‌ను గౌరవించే అన్ని ప్రధాన దేశాలకు మేం ఆహ్వానం పంపాం. చైనా, బ్రెజిల్‌ను ఆహ్వానించాం. భారత్‌కు ఇప్పటికే ఆహ్వానం పంపాం. ఈ విషయమై ఆఫ్రికా, లాటిన్, మధ్యప్రాశ్చ, ఐరోపా, సెంట్రల్ ఆసియా, ఉత్తరఅమెరికా, పసిఫిక్ దేశాలతో పనిచేస్తున్నాం. శాంతి ప్రక్రియలో అన్ని దేశాలకు సమాన ప్రాముఖ్యం ఉంది. మొత్తంగా కావాల్సింది శాంతి మాత్రమే. శాంతి సాధనకు అవసరమైన శక్తి ఉంది. కానీ కావాల్సింది సంకల్పమే" అని జెలెన్‌స్కీ మాట్లాడారు.

**పుతిన్ తనంతట తాను ఆగరు.**

రష్యాతో చర్చలు అనే ఆలోచనను తిరస్కరించిన జెలెన్‌స్కీ.. ఆ దేశాన్ని బలవంతంగా శాంతి ఒప్పందంలోకి తీసుకురావాలని వ్యాఖ్యానించారు. ''రష్యా అధ్యక్షుడు పుతిన్ అంతర్జాతీయ నేరాలకు పాల్పడుతున్నారు. ఎన్నో నిబంధనలను ఉల్లంఘించారు. ఆయన తనంతట తాను ఆగరు. అందుకే ఈ యుద్ధం ఆగదు. ఇది చర్చల ద్వారా సద్దుమణగదు" అని ఉక్రెయిన్ అధ్యక్షుడు అన్నారు. ఏదోఒకరోజు యుద్ధం ముగిసిందని ఇదే హాల్‌లో మాట్లాడుకుంటామని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సైనిక చర్య ముగింపు దిశగా ఐరాస పనిచేస్తుందనే విశ్వాసం వ్యక్తంచేశారు.ఉక్రెయిన్‌లో శాంతిస్థాపనకు ఎలాంటి తోడ్పాటు అవసరమైనా అందించేందుకు సిద్ధమని భారత ప్రధాని నరేంద్రమోదీ పునరుద్ఘాటించిన సంగతి తెలిసిందే. ఐరాస సమావేశాలకు వచ్చిన వీరిద్దరు సోమవారం న్యూయార్క్‌లో 45 నిమిషాలసేపు ద్వైపాక్షికంగా భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌లో శాంతి, స్థిరత్వాలు నెలకొనడానికి అన్నివిధాలా మద్దతునిస్తామని తాను భరోసా ఇచ్చినట్లు మోదీ 'ఎక్స్'లో వెల్లడించారు. గత నెలలో ఉక్రెయిన్‌కు తాను వెళ్లినప్పుడు తీసుకున్న నిర్ణయాల అమలుపైనా సమీక్షించినట్లు చెప్పారు. దీర్ఘకాలం నిలిచేలా శాంతియుత పరిష్కారం కుదిరేందుకు సంపూర్ణంగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. యుద్ధం ముగిసేది ఎప్పుడనేది కాలమే చెబుతుందని, ఘర్షణకు ముగింపు పలకడంపైనే ప్రపంచ నేతలందరి దృష్టి ఉందని చెప్పారు. భారత్‌తో వివిధ రంగాల్లో సంబంధాలు బలోపేతం చేసుకోవడానికి తాము చురుగ్గా ప్రయత్నిస్తున్నామని జెలెన్‌స్కీ చెప్పారు.

# పీఎస్ఆర్, సునీల్‌కూ ముందస్తు బెయిల్ కష్టమే !



అమరావతి : రఘురామకృష్ణరాజు కేసులో సీఐడీ ఏఎస్పీగా పని చేసిన విజయ్ పాల్ అన్ జగన్ రెడ్డి సర్వీస్ బ్యాచ్ అధికారికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించడంతో ఆ కేసులో ఉన్న ఇతరులకూ ఇబ్బందికర పరిస్థితులు తలెత్తబోతున్నాయి.ఈ కేసులో మాజీ సీఎం జగన్ తో పాటు మాజీ ఇంటలిజెన్స్ చీఫ్ సీతారామాంజనేయులు, మాజీ సీఐడీ డీజీ పీవీ సునీల్ కుమార్ పేర్లు కూడా ఉన్నాయి. ఎఫ్ఐఆర్‌లో వీరి పేర్లు నమోదు చేసిన తరవాత విచారణ ప్రారంభించారు. రఘురామపై సుమోటోగా కేసు పెట్టింది.. దర్యాప్తు చేసింది కూడా విజయ్ పాలే . అందుకే ముందుగా ఆయనను విచారించాలనుకుటున్నారు.ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా తప్పించుకు తిరుగుతూండటం.. అసలు అందుబాటులోకి రాకపోవడం వంటి కారణాలతో పోలీసులు ఇప్పటికే ఆయన కోసం గాలింపు చేపట్టారు. ముందస్తు బెయిల్ నిరాకరించడంతో ఆయనను అరెస్టు చేయడం ఖాయంగా కనిపిస్తోంది. విజయ్ పాల్ ను అదుపులోకి తీసుకున్న తర్వాత అసలు సినిమా ప్రారంభమవుతుంది. ముఖ్యంగా ఇంటలిజెన్స్ చీఫ్ సీతారామాంజనేయులు, పీవీ సునీల్ కుమార్ పరిస్థితి ఘోరంగా మారుతుంది. ముందస్తు బెయిల్ నిరాకరిస్తూ హైకోర్టు చేసిన వ్యాఖ్యలను చూస్తే.. వీరికి కూడా ముందస్తు బెయిల్ కష్టమేనని అనుకోవచ్చు.వైఎస్ జగన్ రెడ్డి క్రిమినల్ మెంటాలిటీకి తగ్గట్లుగా అడ్డగోలుగా వ్యవహరించి ఇతరుల జీవితాల్ని రిస్క్ లో పెట్టడానికి.. జీవించే హక్కును హరించడానికి వీరు చేసిన పాపాలు

# ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిన చైనా..!




న్యూఢిల్లీ : చైనా సైన్యం ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించినట్లు తొలిసారి బహిరంగ ప్రకటన చేసింది. బుధవారం ఉదయం పసిఫిక్ మహాసముద్రంలోని అంతర్జాతీయ జలాల్లోని లక్ష్యం పైకి దానిని ప్రయోగించినట్లు పేర్కొంది.ఇటీవల కాలంలో బీజింగ్ అణ్వాయుధాల సంఖ్యను గణనీయంగా పెంచుకొంటున్నట్లు వార్తలొస్తున్న నేపథ్యంలో తాజా పరీక్ష ఆందోళనకరంగా మారింది.పీఎల్ఏ రాకెట్ ఫోర్స్ ఈ ఖండాంతర క్షిపణి డమ్మీ వార్‌హెడ్‌ను అమర్చి స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 8.44కు ప్రయోగించింది. ముందుగా నిర్ణయించిన లక్ష్యానికి ఇది చేరుకొంది. ఈవిషయాన్ని చైనా రక్షణ మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. తమ వార్షిక శిక్షణ ప్రణాళికల్లో ఇది సాధారణంగా జరిగే విషయమేనని చెప్పింది.తమ ఖండాంతర క్షిపణి ప్రయోగ వివరాలను కొన్ని దేశాలు ఆందోళన చెందకుండా ముందే సమాచారం అందించినట్లు షినూవా న్యూస్ ఏజెన్సీ రిపోర్టు చేసింది. అదే సమయంలో పసిఫిక్ సముద్రంలో ఆ మిసైల్ ప్రయాణించిన మార్గాన్ని మాత్రం బీజింగ్ బహిర్గతం చేయలేదు. తమ దళాల శిక్షణ, ఆయుధశక్తి, నిర్ణీత లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం వంటి అంశాలను విశ్లేషించేందుకు ఇది ఉపయోగపడిందన్నారు. ప్రస్తుతం పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ రాకెట్ ఫోర్స్ అధీనంలోనే బీజింగ్‌కు చెందిన సంప్రదాయ, అణు క్షిపణులు ఉన్నాయి. తాజాగా దీనిని ఆధునికీకరించేందుకు చర్యలు చేపట్టింది. ముఖ్యంగా అమెరికాలోని మిసైల్ డిఫెన్స్ వ్యవస్థలు, నిఘా సామర్థ్యాలు వంటివి సంతరించుకోవాలని లక్ష్యంగా పెట్టుకొంది.ప్రస్తుతం చైనా అణుసామర్థ్యాలను 'క్రెడిబుల్ మినిమమ్ డిటరెన్స్' స్థాయిని మించిపోయాయని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు డ్రాగన్ మాత్రం తొలుత అణ్వస్త్రాల వినియోగానికి తాను వ్యతిరేకమని పేర్కొంది. ప్రస్తుతం చైనా మిలటరీ కమిషన్ అధ్యక్షుడి హోదాలో జిన్‌పింగ్‌కు మాత్రమే అణుదాడిని ఆమోదించే శక్తి ఉంది. బీజింగ్ అమ్ములపొదిలో దాదాపు 500 అణు వార్‌హెడ్‌లు ఉన్నాయి. దీంతోపాటు 350 ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు(ఐసీబీఎం) ఉన్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# The murderer was caught on CCTV running away after chopping the body into pieces, Bengaluru Police solved the Mahalakshmi Murder Case

Bengaluru: On 21 September, the dismembered body of 29-year-old Mahalakshmi was brought to Bangalore's Bowring Hospital for postmortem.When the pieces recovered from Mahalakshmi's room and fridge were counted in the morgue, it was found that the murderer had cut Mahalakshmi not into 30 to 40 pieces but into 59 pieces. Yes, 59 pieces. Even the morgue staff were shocked to see so many pieces of a human being. A Bengaluru hospital had never seen a body dismembered into so many pieces before.

The murderer wanted to carry the pieces of the body in a bag

Mahalakshmi used to live on the first floor of a three-storey house in Vyalikaval area of ??Bengaluru. On September 21, the fridge and pieces of her body were found scattered in Mahalakshmi's room. It is suspected that Mahalakshmi was murdered about 19 days ago. During the investigation, the police also found a trolley bag kept in Mahalakshmi's room. According to Bengaluru police sources, it is very possible that the murderer had conspired to put the body parts in this bag and dispose them off somewhere else. But since this area is very crowded, he probably did not get a chance to dispose of the body parts. After investigating the room, police sources also believe that the murder took place in this room and the body parts were cut into pieces here. Because just as it was not easy to take the body parts out of the room in a bag, it was also not possible to bring the body from outside to the room. After inspecting the crime scene, the police also said that after the murder and dismemberment of the body, an attempt was made to clean the room and the bathroom. After the postmortem, the dismembered body was handed over to Mahalakshmi's family. After which her last rites were performed in Bengaluru itself.



Police got clue of the murderer

Now the biggest question is who is Mahalakshmi's murderer and what is the reason behind the murder? So if Bangalore police sources are to be believed, they have found Mahalakshmi's murderer. Not only this, the sources also claim that the family of the murderer they are looking for also lives in Mumbai. Bangalore police has also reached one of the brothers of the same murderer. The murderer's brother told the police that after Mahalakshmi's murder, his brother himself had told him that he had killed Mahalakshmi. Apart from the testimony of the murderer's brother, Bangalore police has also got very important evidence and clues about the murderer from CCTV cameras. In the Vyalikaval area where Mahalakshmi used to live, CCTV cameras were installed at some places on the roads leading to and from her house. The murderer was also captured in those cameras. Bangalore Police Commissioner himself told that the police has identified the murderer and police teams have been sent to many parts of the country to catch him.

Police have kept the murderer's name a secret

According to the information received by Crime Tak, the murderer who is being searched by Bangalore Police is also a hair dresser. He was also close to Mahalakshmi. This hair dresser is a resident of West Bengal. After Mahalakshmi's murder, he is currently hiding somewhere in West Bengal via Bhubaneswar. Crime Tak also has the name of the murderer, but we are not revealing that name so that the murderer does not get alerted.

Police gave clean chit to Hemant and Ashraf

After Mahalakshmi's murder, her husband Hemant Das had initially expressed the suspicion that another friend of his, Ashraf, could be involved in this murder. Ashraf is also a hairdresser and hails from Uttarakhand. According to sources, Ashraf was also close to Mahalakshmi. Hemant Das even accused Ashraf that there was an affair between Ashraf and Mahalakshmi and due to that affair, he and Mahalakshmi separated 9 months ago. After Hemant's complaint, the police searched for Ashraf. Ashraf was in Bengaluru and was at his work. The police brought him to the police station for questioning. And questioned him for a long time. After his statement, his location in the last 20 days, call detail records and eyewitness testimony, the police released Ashraf after questioning. According to police sources, Ashraf has no connection with Mahalakshmi's murder. Rather, the real murderer is currently in Bengal.

The dead body was kept in the fridge for 19 days

Actually Mahalakshmi's family is from Nepal, but they have been living in Bengaluru for the last 35 years. Despite living in the same city, Mahalakshmi was not that close to her mother, sister or brother. After separating from her husband Hemant Das 9 months ago, Mahalakshmi was living alone in a rented house instead of living with her mother or sister. The police were also surprised that Mahalakshmi had last met her family on 19 August on the occasion of Rakhi. Mahalakshmi's mobile was also switched off since 2 September. But despite this, for the next 19 days i.e. till 21 September, the family members never tried to inquire about Mahalakshmi. It was only on 21 September when there was a complaint of foul smell coming from Mahalakshmi's room, that the landlord called Mahalakshmi's mother, after which the truth about Mahalakshmi's room and fridge came out of the house. Even the Home Minister of Karnataka has said that Mahalakshmi's murderer has been identified. The reason for the murder and the rest of the truth will be revealed only after his arrest. Meanwhile, the fridge recovered from the room has also been sent to the forensic lab for investigation.

# Pawan Kalyan addresses Karthi's apology on Tirupathi laddu comment, Suriya responds

Tamil actor Suriya extended his gratitude towards Pawan Kalyan on social media on Tuesday, September 24, after the Andhra Pradesh Deputy Chief Ministeraddressed the apology of his brother Karthiin the Tirupati laddu controversy.In response to Karthi's apology, Pawan Kalyan wrote on X, "Dear @Karthi_Offl garu, I sincerely appreciate your kind gesture and swift response, as well as the respect you've shown towards our shared traditions. Matters concerning our sacred institutions, like Tirupati and its revered prasadam laddus, carry deep emotional weight for millions of devotees, and it's essential for all of us to handle such topics with care (sic)."He continued, "That said, I wanted to bring this to your notice with no intentions behind it, and I understand the situation was unintentional. Our responsibility as public figures is to foster unity and respect, especially regarding what we cherish mostâ??our culture and spiritual values. Let's always strive to uplift these values while continuing to inspire through cinema. I would also like to express my admiration for you as a remarkable actor whose dedication and talent have consistently enriched our cinema (sic)."

# RG Kar Case: Which Famous Lawyer Will Now Represent the Victim's Parents in Supreme Court?



In a significant development ahead of the Supreme Court hearing in the RG Kar case, the victim's parents have decided to change their legal representation. Until now, advocate Bikash Ranjan Bhattacharya was arguing on behalf of the victim's parents in the apex court. However, from now on, renowned human rights lawyer Vrinda Grover will take over the case. Vrinda Grover is one of India's most prominent lawyers, having worked on various human rights cases .Confirming this change, Bikash Ranjan Bhattacharya said, "I have done what was necessary as a lawyer. The rest is up to them. There isn't much left to argue in this case in the Supreme Court as it hasn't raised any questions about the CBI investigation." He also mentioned that the victim's family wanted a lawyer based in Delhi, which led them to appoint another advocate.In the RG Kar case, several hearings have already taken place in the Supreme Court, with the case being heard by a bench led by Chief Justice D.Y. Chandrachud. The next hearing is scheduled for September 30.In the last hearing, the Chief Justice directed the CBI to scrutinize all the information provided by the victim's parents. Additionally, the court also issued several directives to ensure the safety of doctors. Senior lawyer Kapil Sibal is representing the West Bengal state government in this case.

# Rs 135 crores embezzled by making fake bills of Rs 925 crores, 7 including Tasleem, Azim, Junaid arrested

On Tuesday, 24th September, the Uttar Pradesh Police exposed a gang that committed Goods and Service Tax (GST) fraud by issuing bills in the name of fictitious organizations in Muzzafarnagar.In five years, the gang formed 48 bogus companies, issued fake bills totaling Rs 925 crores, and stole GST worth Rs 135 crores.The police have apprehended seven perpetrators, including the gang's mastermind. The accused persons have been identified as Tasleem, Junaid, Aas Mohammad, Sethi, Asif, Moin and Azim. As per the initial reports, the commission for creating fake bills was operated through hawala.According to SSP Abhishek Singh, one individual identified as Ashwini of Ratanpuri police station area had lodged a complaint in the Cyber ??Crime Police Station on September 2nd, saying that some people had created a fake company using his Aadhar card and PAN card and that it had committed GST theft by making fake bills. A case of GST theft of Rs 248 crore was registered.The police later investigated the case to uncover that fake bills amounting to Rs 925 crores had been created to embezzle GST amounting to Rs 135 crore. Arrested accused Tasleem is believed to be the mastermind of the entire scam. However, while the police have arrested 7 persons in the case, Tasleem's brother Wahdat who is also accused in the case is absconding.SSP also confirmed that Tasleem is the gang's mastermind. "This gang used to take documents from unemployed youths by luring them with jobs. Another arrestee Azim is accused managed to create fake KYC of the youths so that a fake firm could be started in their name with a fake




GST number. After this, the gang searched for traders dealing in scrap and junk across the country who did not have GST numbers and dealt in that," the police said.A report by Jagran suggests that GST was stolen by issuing fake bills through bogus companies. The commission for issuing GST bills was not put in the company's account but was collected through Hawala. 7 arrests in the case have been made. Police are looking for one absconding. Further investigations are underway.

# Encounter victim kin's dare to Yogi Adityanath after UP police gun down robber

The younger sister of Anuj Pratap Singh, who was killed by the Uttar Pradesh Special Task Force on Monday in connection with a jewellery robbery in Sultanpur last month, has dared the Yogi Adityanath government to kill all the 15 accused in the case.Police had booked 15 persons, including Anuj, for looting jewellery worth ?1.50 crore from Bharat Jewellers in Sultanpur on August 28.The police killed the second accused at a time the Opposition was questioning the first encounter on September 5 when the STF gunned down another accused, Mangesh Yadav. "Bipin Singh (main accused) and Vinay Shukla had come to our house several times in the past and lured my brother to join their gang. Bipin and Vinay were closely connected to some criminals in Surat. They had implicated my brother in a loot case in Surat when he refused to be their gang member," the minor girl claimed on Tuesday. "We don't know whether he was involved in the



Sultanpur loot case. According to our understanding, the police booked him in the case just because his name was mentioned in the Surat case. We didn't say all this till date but I have to speak out now," she added.The young girl dared the STF to kill all those involved in the jewellery heist. "Whatever they (law-enforcers) did was a crime. They behaved as if they were judges," she told reporters at Janapur village in Amethi district."Our mother passed away during the pandemic. My father and a younger brother are there with us. Anuj was our elder brother and we had thought that he would support us after completing his graduation. But the police killed him," she added.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ సినిమా




రాయల్ స్పోర్ట్స్



# దేవర రెండు భాగాలు.. తారక్ ఏం చెప్పాడంటే..?



ఈమధ్య స్టార్ హీరోల సినిమాలన్నీ కూడా ఒక మోస్తారు బడ్జెట్ దాటితే చాలు రెండు భాగాలుగా రిలీజ్ చేస్తున్నారు. అదేంటి బడ్జెట్ దాటితే రెండు భాగాలేంటని అనుకోవచ్చు. ఇది ఆడియన్స్ వెర్షన్ లో వినిపిస్తున్న మాట. కానీ మన మేకర్స్ చెప్పాలనుకున్న కథ పెద్దది అవుతుంది. ఒక సినిమాగా చెప్పడం కష్టం కాబట్టి రెండు భాగాలుగా చేస్తున్నామని అంటారు. బాహుబలితో మొదలైన ఈ పంథా రాబోతున్న దేవరకు కొనసాగుతుంది.కొరటాల శివ డైరెక్షన్ లో దేవర ప్రకటన వచ్చాక ముందు సినిమాను ఒక ప్రాజెక్ట్ గానే తీద్దామని అనుకున్నారు. కానీ క్యారెక్టర్స్ బాగా రావడంతో సినిమాను రెండు భాగాలని అనౌన్స్ చేశారు. ఇదే విషయంపై ఎన్ టీ ఆర్ కూడా తన స్పందన తెలియచేశారు. రీసెంట్ గా జరిగిన ఇంటర్వ్యూలో కొరటాల శివ రాసిన కథ చాలా పెద్దది. క్యారెక్టర్స్ ఎక్కడ ఎండ్ అవ్వట్లేదు. ఐతే ఆయనకు ప్రోత్సాహం అందిస్తూ క్యారెక్టర్స్ డెవలప్ చేయమని చెప్పానని సినిమా ముందు ఒక భాగంగానే చేయాలని అనుకున్నా క్యారెక్టర్స్ బాగా కుదరడం వల్ల రెండు పార్టులుగా రిలీజ్ చేస్తున్నామని అన్నారు తారక్.సినిమాలో సైఫ్ అలీ ఖాన్ పాత్ర చూసి తాను సర్ ప్రైజ్ అయ్యానని అన్నారు. సినిమా ఫస్ట్ పార్ట్ కే 5 గంటల రష్ వచ్చింది. సినిమా సెకండ్ పార్ట్ కి సంబంధించిన సీన్స్ కూడా కొన్ని షూట్ చేశామని అన్నారు తారక్. సో బలమైన కథ బలమైన పాత్రల వల్లే దేవర రెండు భాగాలుగా చేస్తున్నామని ఎన్ టీ ఆర్ చెప్పారు. కొరటాల శివ దేవర కోసం తన ఫుల్ ఎఫర్ట్ పెట్టారని చెప్పిన తారక్ సినిమా కోసం ఆయన పడిన కష్టం చాలా గొప్పదని అన్నారు.మరో రెండు రోజుల్లో దేవర ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా పై అభిమానుల అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఎన్ టీ ఆర్, జాన్వి కపూర్, సైఫ్ అలీ ఖాన్ నటించిన దేవర సినిమాకు అనిరుద్ రవిచంద్రన్ అద్భుతమైన మ్యూజిక్ అందించారు. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ తో అదరగొట్టేస్తున్న దేవర ఫస్ట్ డే భారీ వసూళ్లను రాబట్టేలా ఉంది. ఓవర్సీస్ లో దేవర రికార్డుల మోత మోగిస్తుంది. ప్రీ సేల్స్ తోనే అక్కడ సెన్సేషనల్ అనిపించుకుంటుంది.

# విజయ్, షారుఖ్ వారసుల దారిలో రవితేజ వారసుడు!



సినిమా ఇండస్ట్రీలో వారసుల ఎంట్రీ అనేది ఇప్పుడు కొత్తగా వస్తున్నది కాదు. అన్ని భాషల సినిమా ఇండస్ట్రీల్లోనూ ప్రస్తుతం వారసులే ఎక్కువగా ఉన్నారు. స్టార్ హీరోల వారసులు ఎక్కువ శాతం ఇండస్ట్రీలోనే ఏదో ఒక రకంగా ఎంట్రీ ఇస్తున్న విషయం మనం చూస్తున్నాం. ముఖ్యంగా హీరోల వారసులు ఎక్కువగా హీరోలుగానే ఎంట్రీ ఇస్తున్నారు. కానీ ప్రస్తుత జనరేషన్ లో మాత్రం కాస్త మార్పు కనిపిస్తుంది. బాలీవుడ్ బాద్ షా షారుఖ్ తనయుడు దర్శకత్వం చేస్తున్నాడు, కోలీవుడ్ సూపర్ స్టార్ విజయ్ తనయుడు డైరెక్షన్ చేస్తున్నాడు. ఇప్పుడు రవితేజ తనయుడు సైతం దర్శకుడిగా వచ్చేందుకు సందీప్ వంగ వద్ద అసిస్టెంట్ గా చేస్తున్నాడు.టాలీవుడ్ తో పాటు అన్ని భాషల సినిమా ఇండస్ట్రీలోనూ వారసులు పెద్ద మొత్తంలో ఉన్నారు. ముందు ముందు చాలా మంది వారసులు రాబోతున్నారు. సినిమా ఇండస్ట్రీలో వస్తున్న పారితోషికాలు, గుర్తింపు కారణంగా మరే చోట దక్కదు. అందుకే హీరోల వారసులు మాత్రమే కాకుండా దర్శక నిర్మాతల వారసులు సైతం సినిమా ఇండస్ట్రీలోనే ఎంట్రీ ఇస్తున్నారు. స్టార్స్ కిడ్స్ ఎక్కువ శాతం హీరోలుగా ఎంట్రీ ఇచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కానీ టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ తనయుడు మహాధన్ మాత్రం దర్శకత్వం పై ఆసక్తి చూపిస్తున్నారు. ఆ మధ్య ఒక సినిమాలోనూ నటించిన ఇతగాడు త్వరలోనే హీరోగా ఎంట్రీ ఇస్తాడని అంతా అనుకుంటున్నారు. హీరోగా ఎంట్రీ ఇస్తాడని భావిస్తున్న తరుణ్ లో మహాధన్ దర్శకత్వం పై ఆసక్తిని కనబర్చుతున్నట్లుగా తెలుస్తోంది. తనకు ఎంతో ఇష్టమైన దర్శకుడు సందీప్ వంగ వద్ద ప్రస్తుతం అసిస్టెంట్ గా మహాధన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం అతడి వయసు తక్కువే. కనుక మరో రెండు మూడు సంవత్సరాల తర్వాత దర్శకుడిగా ఎంట్రీ ఇస్తాడేమో చూడాలి. దర్శకులుగా చేసిన వారు హీరోలుగా చేశారు. రవితేజ అసిస్టెంట్ డైరెక్టర్ గా ఇండస్ట్రీలో అడుగు పెట్టినా హీరోగా మారిన విషయం తెల్సిందే. మహాధన్ సైతం మొదట దర్శకుడిగా చేసి ఆ తర్వాత హీరోగా ఎంట్రీ ఇస్తాడేమో చూడాలి.దర్శకుడిగా మెళకువలు నేర్చుకుంటే హీరోగా మంచి సినిమాలు ఎంపిక చేసుకునే అవకాశాలు ఉంటాయనే ఉద్దేశ్యంతో మహాధన్ ప్రస్తుతం సందీప్ వంగ వద్ద అసిస్టెంట్ గా చేస్తున్నాడా అనేది తెలియాల్సి ఉంది. మొత్తానికి మహాధన్ అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేస్తున్నాడు. ఈ విషయం రవితేజ ఫ్యాన్స్ కి ఒకింత నిరుత్సాహం కలిగించేదే. కానీ ముందు ముందు కచ్చితంగా వారు కోరుకున్న విధంగా సినిమా ఇండస్ట్రీలో మహాధన్ హీరోగా సినిమాలు చేస్తాడేమో చూడాలి. విజయ్ తనయుడు, షారుఖ్ ఖాన్ తనయుడు సైతం హీరోలుగా ఎంట్రీ ఇస్తారని ఫ్యాన్స్ ఆశిస్తే డైరెక్షన్ వైపు అడుగులు వేస్తున్నారు. వారు సైతం భవిష్యత్తులో హీరోలుగా ఎంట్రీ ఇస్తారేమో చూడాలి.

# చీరలో ఉప్పెన పాప.. హై గ్లామర్ ట్రీట్



గ్లామరస్ బ్యూటీ కృతి శెట్టి తన మొదటి సినిమాతోనే టాలీవుడ్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది. ఉప్పెన సినిమా ద్వారా యూత్‌లో ఫేవరెట్ హీరోయిన్‌గా మారిన కృతి, ఆ తర్వాత వరుసగా మంచి అవకాశాలు అందుకుంది. కానీ, ఆ సినిమాల ఫలితాలు అనుకున్నంత స్థాయిలో లేకపోవడంతో కెరీర్‌లో కొంత తగ్గుదల కనిపించింది.ఉప్పెన తర్వాత నాని తో చేసిన శ్యామ్ సింగరాయ్, నాగ చైతన్య తో చేసిన బంగార్రాజు సినిమాలు సక్సెస్ సాధించినా, ఆ తర్వాత వచ్చిన మాచర్ల నియోజకవర్గం, వారియర్, కస్టడీ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. అయితే, సినిమాల పరంగా వచ్చిన ఈ కష్టాలను పక్కన పెడితే, కృతి శెట్టి సోషల్ మీడియాలో మాత్రం పూర్తిగా తన క్రేజ్‌ను నిలబెట్టుకుంది.ఇటీవల తన గ్లామర్ ఫోటోషూట్స్‌తో ప్రేక్షకులను, అభిమానులను ఆకట్టుకుంటూ వస్తోంది. పలు స్టైలిష్ ఔట్‌ఫిట్స్‌లో కృతి తన గ్లామర్‌ను నూతన పంథాలో చూపిస్తూ ఫ్యాషన్ లవర్స్‌ని, యూత్‌ని ఎంతగానో ఆకర్షిస్తోంది. తాజాగా కృతి, పింక్ కలర్ చీరలో కనువిందు చేస్తూ, ఫ్యాన్స్ హృదయాలను దోచుకుంటోంది. ఆమె బాడీ లాంగ్వేజ్, సున్నితమైన నడుము, చిరునవ్వుతో ఫోటోలో మరింత గ్లామర్‌ను మెరిసేలా చేస్తోంది.సోషల్ మీడియాలో ఆమె షేర్ చేస్తున్న ప్రతి ఫోటో వైరల్ అవుతూ, అభిమానుల నుంచి మంచి స్పందనను రాబడుతోంది. కృతి పిక్స్‌కు నెటిజన్లు "బేబమ్మ అదుర్స్", "సూపర్ గ్లామర్" అంటూ కామెంట్లతో ప్రేమను చాటుతున్నారు. ఇప్పటికే తమిళ, మలయాళ చిత్రాల్లో పలు ప్రాజెక్ట్స్‌లో బిజీగా ఉన్న కృతి, తెలుగు సినిమాల్లో తిరిగి అవకాశాలను అందుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. మరి రాబోయే రోజుల్లో అమ్మడికి ఎలాంటి అవకాశాలు అందుతాయో చూడాలి.

# అర్జున్ రెడ్డి బ్యూటీకి ఎట్టకేలకు ఓ బిగ్ ఛాన్స్..!



విజయ్ దేవరకొండ హీరోగా సందీప్ వంగ దర్శకత్వంలో వచ్చిన అర్జున్ రెడ్డి ఏ స్థాయి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ సినిమా భారీ వసూళ్లు నమోదు చేయడంతో పాటు హీరో విజయ్ దేవరకొండ కి, హీరోయిన్ షాలిని పాండే కి మంచి గుర్తింపు ను తెచ్చి పెట్టింది. ఇద్దరి మధ్య రొమాన్స్, ముద్దు సన్నివేశాలు ఇలా ప్రతి ఒక్కదాని గురించి జరిగిన చర్చతో షాలిని పాండే గురించి చాలా వార్తలు వచ్చాయి. టాలీవుడ్ లో ఆమె బిజీ బిజీగా సినిమాలు చేసే అవకాశం ఉందని అంతా భావించారు. కానీ అదృష్టం కలిసి రాకపోవడంతో షాలిని పాండే కు అర్జున్ రెడ్డి తర్వాత ఆ స్థాయి విజయం దక్కలేదు.టాలీవుడ్ తో పాటు ఇతర భాషల్లోనూ అడపా దడపా సినిమాలు చేస్తూ వస్తున్న ఈ అమ్మడు ఎట్టకేలకు ఓ బిగ్ ఛాన్స్ ను దక్కించుకుంది. తమిళ స్టార్ హీరో ధనుష్ సినిమాలో ముఖ్య పాత్రలో నటించే అవకాశంను ఈ అమ్మడు సొంతం చేసుకుంది. టాలీవుడ్ లో దక్కని గుర్తింపును కోలీవుడ్ లో ఈ అమ్మడు వెతుక్కుంటుంది. అందుకే ధనుష్ తో ఛాన్స్ వచ్చిన వెంటనే ఏమాత్రం వెనకాడకుండా ఓకే చెప్పింది. ధనుష్ స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న ఈ సినిమా లో ఇప్పటికే నిత్యా మీనన్ హీరోయిన్ గా నటించబోతుందనే వార్తలు వచ్చాయి. ఇప్పుడు మరో హీరోయిన్ గా షాలిని పాండేను ఎంపిక చేయడం జరిగిందట.ధనుష్ బ్యాక్ టు బ్యాక్ హిట్స్ తో దూసుకు పోతున్నాడు. ఒక వైపు ఇతర దర్శకులతో కలిసి సినిమాలు చేస్తున్న ధనుష్ మరోవైపు సొంత దర్శకత్వం లోనూ సినిమాలు చేస్తూ బిజీ బిజీగా ఉన్నాడు. ఇటీవలే రాయన్ సినిమాతో దర్శకుడిగా హిట్ కొట్టిన ధనుష్ తాజాగా 'ఇడ్లీ కడై' అనే చిత్రాన్ని ప్రకటించాడు. చిన్న బడ్జెట్ తో ధనుష్ చేయబోతున్న ఈ ప్రయోగాత్మక సినిమాలో నిత్యా మీనన్ హీరోయిన్ గా నటించబోతుంది. కీలక పాత్రకు గాను షాలిని పాండే ను ఎంపిక చేయడం జరిగిందని తెలుస్తోంది. షాలిని పాండే కి ప్రాముఖ్యత ఉన్న పాత్ర లభిస్తే తప్పకుండా ఆమె ఇండస్ట్రీలో మరిన్ని ఆఫర్లు సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి.ఇడ్లీ కడై సినిమాను ధనుష్ దర్శకత్వంలో డాన్ పిక్చర్స్, వండార్బార్ ఫిలిమ్స్ బ్యానర్ లు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ ఈ సినిమా కోసం సంగీతాన్ని అందిస్తున్నాడు. ఇప్పటికే పాటల రికార్డింగ్ పూర్తి అయ్యాయి అనే వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం వచ్చే ఏడాది సమ్మర్ కానుకగా ఈ సినిమాను ధనుష్ ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నాడు. మరో వైపు ధనుష్ తన ప్రస్తుత సినిమాను శేఖర్ కమ్ముల దర్శకత్వంలో చేస్తున్నాడు. కుబేరా టైటిల్ తో రూపొందుతున్న ఆ సినిమాలో నాగార్జున కీలక పాత్రలో నటించడం విశేషం.

# ఆర్సీబీ రిటెన్షన్ లిస్ట్ ఇదేనా..? అనుకున్నట్లే వారికి చెక్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ రిటైన్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తన జాబితాను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఇదేమీ అధికారికంగా ఫ్రాంచైజీ నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు.క్రికెట్ వర్గాల ప్రకారం ఇద్దరు స్టార్ క్రికెటర్లను ఆర్సీబీ విడుదల చేసిందట. రిటైన్ చేసుకొనే సంఖ్యను ఇంకా బీసీసీఐ ఖరారు చేయాల్సిఉంది. రిటెన్షన్ం రైట్ టు మ్యాచ్ ఆప్షన్‌తో కలిపి ఆరుగురిని తమవద్ద ఉంచుకొనే వెసులుబాటు కల్పిస్తుందని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. దీంతో ఐదుగురితో కూడిన రిటెన్షన్ లిస్ట్‌ను ఆర్సీబీ సిద్ధం చేసినట్లు సమాచారం.విరాట్ కోహ్లీ, మహమ్మద్ సిరాజ్, యశ్ దయాళ్, రజత్ పటీదార్, విల్‌జాక్స్‌కు అవకాశం దక్కనుంది. అనుకున్నట్లుగానే కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్‌ను అట్టిపెట్టుకోవడం లేదని తెలుస్తోంది. ఐపీఎల్ 2024 ఎడిషన్‌లో పెద్దగా రాణించకపోవడంతోపాటు ఫాఫ్ వయసు 40 ఏళ్లకు చేరింది. అతడి బదులు మరొక యువకుడిని తీసుకొని జట్టు పగ్గాలు అప్పగించాలనేది ఆర్సీబీ ఆలోచనగా ఉందని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. ఈ లిస్ట్ ప్రకారం.. ఇక గత సీజన్‌లో ఘోరంగా విఫలమైన గ్లెన్ మాక్స్‌వెల్‌పై వేటు పడింది. భారీ అంచనాలు పెట్టుకున్న కామెరూన్ గ్రీన్ కూడా ప్రభావం చూపలేదు. ఈ ముగ్గురు స్టార్లను ఆర్సీబీ పక్కన పెట్టేసినట్లే.నవంబర్ రెండో వారంలో మెగా వేలం జరిగే అవకాశం ఉంది. ఈసారి కూడా దుబాయ్‌లోనే నిర్వహించాలని బీసీసీఐ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే చెన్నై, దిల్లీ, కోల్‌కతా కూడా తమ రిటైన్ జాబితాలను సిద్ధం చేసుకున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఆ జాబితాలు ఏంటో చూద్దాం.. ఇవన్నీ అనధికారిక లిస్టులే.

చెన్నై సూపర్ కింగ్స్: రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), రవీంద్ర జడేజా, శివమ్ దూబె, మతీశా పతిరణ, ఎంఎస్ ధోనీ

దిల్లీ క్యాపిటల్స్: రిషభ్ పంత్ (కెప్టెన్), అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, జేక్ ఫ్రేజర్, ట్రిస్టన్ స్టబ్స్

కోల్‌కతా నైట్ రైడర్స్: శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), రింకు సింగ్, సునీల్ నరైన్, ఆండ్రి రస్సెల్, ఫిల్ సాల్ట్

# అది మార్క్‌వా టెక్నిక్.. ఇప్పుడు కేఎల్ రాహుల్ ఆచరించాడు: భారత ఫీల్డింగ్ కోచ్




ప్రపంచ క్రికెట్‌లో అత్యుత్తమ స్లిప్ ఫీల్డర్‌గా ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మార్క్‌వాకు మంచి పేరుంది. ఆ జట్టుకు అతడొక పెద్ద ఆస్తిగా ఉండేవాడు.అటువైపు ఎంతటి క్లిష్టమైన క్యాచ్ వచ్చినా సరే వదిలిపెట్టేవాడు కాదు. ఇప్పుడు టీమ్‌ఇండియాలోనూ అలాంటి క్రికెటర్ ఉన్నాడంటున్నాడు ఫీల్డింగ్ కోచ్ టి.దిలీప్. భారత మిడిలార్డర్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌ను మార్క్‌వాతో పోల్చడానికి కారణాలను దిలీప్ వెల్లడించాడు. బంగ్లాదేశ్‌తో తొలి టెస్టులో ప్రమాదకరమైన బ్యాటర్ ముష్ఫికర్ రహీమ్ ఇచ్చిన క్యాచ్‌ను కేఎల్ అద్భుతంగా ఒడిసిపట్టాడు. కేఎల్ వద్ద అద్భుతమైన టెక్నిక్ ఉందని.. మార్క్‌వా కూడా గతంలో ఇలాంటి స్ట్రాటజీనే పాటించేవాడని దిలీప్ పేర్కొన్నాడు."బంగ్లాదేశ్‌పై తొలి టెస్టులో కేఎల్ రాహుల్ అద్భుతమైన క్యాచ్ పట్టాడు. ఇక్కడ ఓ విషయం గురించి ప్రత్యేకంగా చెప్పాలనిపించింది. తన చేతులతోపాటు శరీరం కూడా క్యాచ్ కోసం వెళ్లిపోయింది. ఎలాంటి పొరపాటు లేకుండా క్యాచ్‌ను అందుకొన్న కేఎల్.. ఎక్కడా మిస్ కాకూడదనే వ్యూహంతో తన బాడీని కవర్ చేశాడు. ఇలా చేయడం వల్ల బంతి కాస్త దూరంగా వెళ్తున్నాసరే ఇబ్బందిపడకుండా అందుకోవడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి. ఇలాంటి టెక్నిక్‌ను గతంలో ఆసీస్ స్టార్ మార్క్‌వా వినియోగించేవాడు. మోకాలిని ఓపెన్ చేసి సిద్ధంగా ఉంటే బంతి దూరంగా పోతున్నా పట్టేయవచ్చు. మార్క్‌వాతో పోల్చడానికి ఇదొక గొప్ప ఉదాహరణ.స్లిప్‌లోనే కాకుండా.. మిడాన్ ఫీల్డింగ్‌లోనూ కేఎల్ రాహుల్ చురుగ్గా ఉంటాడు. క్యాచ్‌ల కోసం అతడు చూపించిన విధానం అద్భుతం. బంతి కింద పడకుండా తన వేళ్లను ఎలా ఉపయోగించాలనే దానిపై పూర్తి అవగాహన ఉండాలి. మైదానంలో సరైన సమయంలో ఆచరించాలి. కేఎల్ రాహుల్ ఎత్తుగా ఉండే ప్లేయర్. అలాంటి వ్యక్తి క్యాచ్‌ను అందుకోవడం తేలికైన విషయమేం కాదు" అని దిలీప్ వ్యాఖ్యానించాడు. తొలి ఇన్నింగ్స్‌లో బుమ్రా వేసిన 13వ ఓవర్‌లో ముష్ఫికర్ రహీమ్ (8) ఆడిన బంతిని రెండో స్లిప్‌లో ఉన్న కేఎల్ రెండు చేతులతో అందుకొన్నాడు. రెండో ఇన్నింగ్స్‌లోనూ ముష్ఫికర్ ఇచ్చిన క్యాచ్‌ను రాహుల్ మిడాన్‌లో ఒడిసిపట్టాడు. ఈసారి అశ్విన్ బౌలర్.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com